RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 317 | గురువారం 19- 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

### ఏసీబీ నోటీసుపై

## స్పందించిన కేటీఆర్



- సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ స్వాధీనంపై తీవ్ర అభ్యంతరం
- సెల్‌ఫోన్ అప్పగించాలన్న ఏసీబీ నోటీసులపై స్పందించిన కేటీఆర్
- ప్రాథమిక హక్కులు, గోప్యతకు భంగమంటూ లేఖ

హైదరాబాద్ : ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారానికి సంబంధించి తన సెల్‌ఫోన్‌ను అప్పగించాలంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) జారీ చేసిన నోటీసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఏసీబీ అధికారులకు ఒక లేఖ రాశారు. ఫార్ములా–ఈ కార్ రేసు నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ విచారణ జరుపుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే కేటీఆర్‌ను కూడా అధికారులు విచారిస్తున్నారు. విచారణలో భాగంగా కేటీఆర్ వాడుతున్న సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ను తమకు అందజేయాలని ఏసీబీ అధికారులు కోరారు. అయితే, తన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరడం ప్రాథమిక హక్కులకు, మిగతా..2లో

### తెలంగాణ రైతుల ప్రయోజనాలకు

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై సచివాలయంలో రాష్ట్ర ఎంపీల సమావేశం
- ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- పోలవరం-బనకచర్ల విషయంలో విభజనచట్టాన్ని కూడా ఏపీ ఉల్లంఘిస్తోందని ఉత్తమ్ ఆరోపించారు.
- గోదావరి ట్రిబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తోందని, తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఏపీ వ్యతిరేకించిందని,




హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి–బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గోదావరి–బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించిందని, రాష్ట్రంలోకి గోదావరి రెంజల్ మండలం కందకుర్తి వద్ద ప్రవేశిస్తోందని, రాష్ట్రంలో గోదావరిపై తొలి ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పీ అని, తుమ్మిడిహట్టి వద్ద 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు తలపెట్టారని, ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 4 రిజర్వాయర్లు డిజైన్ చేశారని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే లక్ష్యంతో రూపొందించారని వివరించారు. పోలవరం–బనకచర్ల విషయంలో విభజనచట్టాన్ని కూడా ఏపీ ఉల్లంఘిస్తోందని ఉత్తమ్ ఆరోపించారు. బనకచర్లపై ఏపీ కేంద్రానికి ప్రీ ఫీజబులిటీ రిపోర్టు ఇచ్చిందని, ఏపీ రిపోర్టుపై స్పందించాలని కేంద్రం మమ్మల్ని అడిగిందని తెలిపారు.మేం పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని,

- మిగతా..2లో

### రేవంత్ రెడ్డి ఆ పని చేస్తేనే నామినేషన్లు వేయనిస్తాం




- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న కవిత
- బీసీ రిజర్వేషన్లకు రేవంత్ అనుమతి తీసుకురావాలని డిమాండ్
- మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని సూచన

### ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తవం

## విచారణకు ఎక్కడికైనా వస్తా

'బైబిల్‌పై ప్రమాణం చేసి చెబుతున్నా ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం.

- నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గరివాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు
- ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారని వెల్లడి
- ఇద్దరు సీఎంలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషనే ఫోన్ ట్యాపింగ్' అని షర్మిల వ్యాఖ్యానించారు.
- 'స్వయంగా నేను చెల్లెలైనా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదనేదే కుట్ర పన్నారు.




అమరావతి : ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తమేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. తన ఫోన్, తన భర్త ఫోన్?తో పాటు తనకు దగ్గరివాళ్లవి కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. ఇది జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆనాడు ట్యాపింగ్ జరిగిన ఆడియో ఒకటి తనకు వినిపించారని చెప్పారు. ఈ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తానని స్పష్టం చేశారు. విశాఖలో షర్మిల మీడియాతో మాట్లాడారు. 'బైబిల్‌పై ప్రమాణం చేసి చెబుతున్నా ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం. ఈ విషయంలో రేవంత్, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య సంబంధం చూసి మిగతా..2లో

## రైతులకు అండగా నిలవాలి

- హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని ఆదేశం
- కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.
- ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు.
- జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని సీఎం చంద్రబాబు స్పష్టం



అమరావతి : పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచాలని సీఎ ఆదేశించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు: మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్?డీ బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు మిగతా..2లో

### క్రిమినల్స్ కోసం యాత్రలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్




- జగన్ సత్తెనపల్లి పర్యటనపై మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు
- పరామర్శల పేరుతో రాజకీయ యాత్రలు చేస్తున్నారని ఆగ్రహం
- రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు జగన్ యత్నిస్తున్నాడని దుయ్యబట్టారు.

### పల్నాడు జిల్లా రెంటపాళ్లలో

## మాజీ సీఎం జగన్ పర్యటన

- ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ
- నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు.



అమనిరావతి :రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు మిగతా..2లో

### క్రొయేషియాలో ప్రధాని మోదీకి

## ఘనస్వాగతం

ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు!




- భారతీయ వ్యాపారవేత్తలతో సమావేశమై వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై ప్రధాని మోదీ చర్చించారు.
- క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలానోవిక్, ప్రధాని ఆండ్రేజ్ ప్లెంకోవిక్‌లతో మోదీ ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు.

### ప్రజల్ని భయభ్రాంతులకు

## గురిచేస్తున్నారు

రప్పా రప్పా నరుకుత్తం.. నా... అన్న వస్తాడు.. అంతు చూస్తాడు.. ఎవడైన రానీ.. తొక్కి పడేస్తాం...

2029 లో వైఎస్ఆర్సీపీ వచ్చిన వెంటనే గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా.. రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని..

వైసీపీ బ్యానర్లను నారా లోకేష్ కోట్ చేస్తూ పోస్ట్ చేశారు.

వైసిపి పార్టీ సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా కూడా మారిందని లోకేష్ విమర్శించారు.



అమరావతి : వైసీపీ నేతలు, కార్యకర్తలు వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా కూడా మారిందని లోకేష్ విమర్శించారు. ప్రజల్ని భయకంపితుల్ని చేయాలనుకునే ఇలాంటి చేష్టల్ని ఉపేక్షించేదిలేదని మంత్రి లోకేష్ అన్నారు.

మిగతా..2లో

## మొదటిపేజీ తరువాయి

# ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు



తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్'లో లోకేష్ ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. రప్పా రప్పా నరుకుత్తం.. నా.., అన్న వస్తాడు.. అంతు చూస్తాడు.., ఎవడైన రానీ.. తొక్కి పడేస్తాం.., 2029 లో వైఎస్ఆర్సీపీ వచ్చిన వెంటనే గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా.. రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని.. అంటూ పెట్టిన వైసీపీ బ్యానర్లను నారా లోకేష్ కోట్ చేస్తూ పోస్ట్ చేశారు. 'యథా అధినేత.. తథా నాయకులు, కార్యకర్తలు. వైసిపి.. సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా మారింది. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వైసిపి పద్ధతి మారలేదు. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం దారుణం. ప్రజా పాలనలో ఇటువంటి చర్యలను ఉపేక్షించం.' అని లోకేష్ అన్నారు. ఇలా ఉండగా, ఈరోజు రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్ ఫుల్ బిజీగా గుడుపుతున్నారు. న్యూఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ని లోకేష్ కలిశారు. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని లోకేష్ ఈ సందర్భంగా కోరారు. పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక రాయలసీమ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశానన్న లోకేష్.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తవం

# విచారణకు ఎక్కడికైనా వస్తా




రక్త సంబంధం కూడా చిన్నబోయింది. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే ఇద్దరి స్కెచ్ ఫోన్ ట్యాపింగ్. ఆనాడు కేసీఆర్, జగన్ మధ్య మంచి అవినాభావ సంబంధం ఉండేది. ఇద్దరు సీఎంలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషనే ఫోన్ ట్యాపింగ్' అని షర్మిల వ్యాఖ్యానించారు.

### ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తవం

"వైవీ సుబ్బారెడ్డి మా ఇంటికొచ్చి నా ఫోన్ ట్యాప్ అవుతున్నట్లు చెప్పారు. ట్యాప్ చేసిన ఒక ఆడియో నాకు స్వయంగా వినిపించారు. ఇప్పుడు సుబ్బారెడ్డి ఒప్పుకుంటారా అంటే అనుమానమే? జగన్ మేనల్లుడు, మేనకోడలు ఆస్తి కాజేసే అంశంలో సుబ్బారెడ్డితో అబద్ధాలు చెప్పించారు. ఇలాంటి పరిస్థితిలో వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకుంటారని అనుకోను. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికైనా వస్తా. స్వయంగా వింటే ఎందుకు మౌనంగా ఉన్నారని అందరూ అడగొచ్చు. మౌనంగా ఉన్నానంటే ఆనాటి పరిస్థితులు వేరు. అప్పుడు వాళ్ల అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది." – వైఎస్ షర్మిల, ఏపీసీసీ అధ్యక్షురాలు 'స్వయంగా నేను చెల్లెలైనా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదనేదే కుట్ర పన్నారు. నా భవిష్యత్‌ను పాతిపెట్టాలని ఎన్నో చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్. నాకు సపోర్ట్ చేసిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా వారిని రానివ్వలేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కిపెట్టాలని చూశారు. ఆనాడు ఉన్న ప్రభుత్వాలు ఇప్పుడు లేవు. నేను కేసు పెట్టాలనుకుంటే అప్పుడే పెట్టేదాన్ని. అమ్మకు ఇచ్చిన ఆస్తి విషయంలో కేసు వేసినప్పుడే నేను కేసు వేసేదాన్ని. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలి' అని షర్మిల కోరారు.

# ఏసీబీ నోటీసుపై స్పందించిన కేటీఆర్

వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో నొక్కి చెప్పిందని ఆయన గుర్తు చేశారు. ఏసీబీ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్ ఫోన్‌ను గానీ, ల్యాప్‌టాప్‌ను గానీ ఏసీబీకి అప్పగించాల్సిన అవసరం లేదని న్యాయనిపుణులు కేటీఆర్‌కు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ న్యాయ సలహా మేరకే కేటీఆర్ ఏసీబీకి లేఖ ద్వారా తన నిర్ణయాన్ని తెలియజేశారు

# రేవంత్ రెడ్డి ఆ పని చేస్తేనే నామినేషన్లు వేయనిస్తాం: కవిత

హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి రాకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లకు అనుమతి తీసుకువస్తేనే నామినేషన్లు వేయనిస్తాం. లేదంటే ప్రతి వార్డులో వందల సంఖ్యలో నామినేషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తాం" అని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ, మండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపామని, పార్లమెంటులో ఈ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. "జులై రెండో వారం వరకు కేంద్రానికి గడువు ఇస్తున్నాం. ఆలోపు అనుమతి రాకపోతే జులై 17 నుంచి రైలు రోకోలు నిర్వహిస్తాం" అని కవిత హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అడ్డుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" పైన కూడా ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరపాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఎన్‌కౌంటర్లు అమానవీయ చర్యలని, ఈ ఆపరేషన్‌ను తమ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. మావోయిస్టు సమస్యకు చర్చలే పరిష్కారమని ఆమె అభిప్రాయపడ్డారు.

# పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.

### "పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య"

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. "జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు" అని జగన్ ఆవేదనగా చెప్పారు.



### "రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది"

రాష్ట్రంలో అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ కనిపించడం లేదని, కేవలం 'రెడ్ బుక్ రాజ్యాంగం' మాత్రమే అమలవుతోందని జగన్ విమర్శించారు. "రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయనడానికి ఈ ఆంక్షలే నిదర్శనం. ఎన్నికల ఫలితాల సమయంలో తమకు అనుకూలమైన పోలీసు అధికారులను నియమించుకుని, కూటమిని గెలిపించుకోవడానికి అనేక అన్యాయాలకు పాల్పడ్డారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు" అని అన్నారు. నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. "నాగమల్లేశ్వర రావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది" అని జగన్ ప్రశ్నించారు. ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతులకు అండగా నిలవాలి

మొదటి పేజి తరువాయి

వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు ప్రారంభించామని వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు. రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన: ఆయిల్?పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్?పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే ఆ పంటకు మార్కెట్?లో



ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.డింగ్ విధానాలను అమలు: ఈ ఏడాదిలో కోకో 12000 మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10000 మెట్రిక్ టన్నుల విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్?కు అవసర మైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రొయేషియాలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం..

# ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు!

మొదటి పేజి తరువాయి




ఢిల్లి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటన చివరి దశలో [illegible] బుధవారం(జూన్ 18) [illegible] చేరుకున్నారు. కెనడాలో జరిగిన 7 సమావేశంలో పాల్గొన్న తర్వాత ప్రధాని మోదీ క్రొయేషియా చేరుకున్నారు. అధికారిక పర్యటనలో క్రొయేషియా చేరుకున్న తొలి భారతీయ ప్రధాని మోదీ. ఆయన పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. క్రొయేషియా రాజధాని జాగ్రెబ్‌లో అడుగు పెట్టిన ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. కెనడాలో జీ-7 సదస్సుకు హాజరైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రొయేషియా చేరుకున్నారు. క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలానోవిక్, ప్రధాని ఆండ్రేజ్ ప్లెంకోవిక్‌లతో మోదీ ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. విద్య, ఐటీ, స్టార్టప్‌లు, పునరుత్పాదక శక్తి, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి వంటి రంగాల్లో సహకార ఒప్పందాలపై చర్చలు జరిగాయి. అక్కడి విశ్వవిద్యాలయాల్లో హిందీ బోధనకు మద్దతు లాంటి అంశాలపై కూడా చర్చించారు. భారతీయ వ్యాపారవేత్తలతో సమావేశమై వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై ప్రధాని మోదీ చర్చించారు. క్రొయేషియాతో భారతదేశం అనేక శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగిస్తోంది. జాగ్రెబ్ విశ్వవిద్యాలయంలోని ఇండాలజీ విభాగం గత 60 సంవత్సరాలుగా పనిచేస్తోంది. ఈ యూరోపియన్ దేశంలో యోగా, ఆయుర్వేదంపై కూడా విస్తృత ఆసక్తి ఉంది. గత మూడు సంవత్సరాలలో క్రొయేషియాలోని భారతీయ సమాజం వేగంగా మారిపోయింది. డిసెంబర్ 2024 నాటికి, క్రొయేషియాలో దాదాపు 17,000 మంది భారతీయులు ఉన్నారు. చాలా మంది భారతీయ కార్మికులు స్వల్ప నుండి మధ్యస్థ కాల ఒప్పందాలపై పని చేయడానికి ఇక్కడికి వస్తారు. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్న వారిలో కనీసం 90 శాతం మంది క్రొయేషియాలో నిర్ణీత కాలం పాటు నివసిస్తున్న జనాభాలో భాగం. ఇదిలావుంటే, ఈ పర్యటనకు ముందు ప్రధాని మోదీ జూన్ 15న సైప్రస్‌కు వెళ్లారు. అక్కడ 'ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ కారిడార్ ప్రాజెక్టులో భాగస్వామ్యంపై చర్చించారు. మారిటైం, రక్షణ, సైబర్ భద్రత రంగాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలు చేయడం జరిగింది. జూన్ 16న కెనడాలో జీ7 సమ్మిట్‌లో పాల్గొని, గ్లోబల్ సౌత్, వాణిజ్యం, పర్యావరణం, శాంతి అంశాలపై ప్రపంచ నేతలతో చర్చించారు. ఈ మూడు దేశాల పర్యటన ద్వారా భారతదేశం తన అంతర్జాతీయ సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాక, వ్యూహాత్మక భాగస్వామ్యాలను విస్తరించేందుకు అడుగులు వేసింది.

# క్రిమినల్స్ కోసం యాత్రలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్ మాత్రమే

మొదటి పేజి తరువాయి

మద్యం కుంభకోణంలో ఒక్కక్కోరూ అరెస్టై తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతుంటే ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ కుట్ర రాజకీయాలకు తెరలేపాడని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ప్రపంచం గుర్తించేలా ఈ నెల 21న యోగాడే నిర్వహణకు ప్రభుత్వం సమాయత్తమవుతుంటే, రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు జగన్ యత్నిస్తున్నాడని దుయ్యబట్టారు. క్రిమినల్స్ కోసం మద్దతు యాత్రలు: రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా జగన్ చేస్తున్న కుట్రలు ప్రజలు గ్రహించాలని మంత్రి కోరారు. డీజేలు, తీన్ మార్ డ్యాన్స్?లు, గజమాలలతో చేసేది పరామర్శ యాత్రా అని నిమ్మల నిలదీశారు. నిన్న గంజాయ్ బ్యాచ్?కు మద్దతు, నేడు బెట్టింగ్ బ్యాచ్?కు విగ్రహాలా అని ప్రశ్నించారు. క్రిమినల్స్ కోసం మద్దతు యాత్రలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సంస్కృతిని ఎటు తీసుకుపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శల పేరుతో రాష్ట్ర ప్రజలపై దాడి చేస్తున్నాడని మండిపడ్డారు. మానవత్వం ఉన్న ఏ మనిషి అయినా వాహనం ఢీ కొంటే వెంటనే ఆసుపత్రికి తరలిస్తారని నిమ్మల తేల్చిచెప్పారు. అలజడి సృష్టిస్తూ కుట్రలకు తెర: ఏడాది క్రితం చనిపోయిన ఓ వ్యక్తి కుటుంబ పరామర్శకు వెళ్తూ మరో ఇద్దరి ప్రాణాలు తీయటం జగన్ రాజకీయమా అని మంత్రి ఆక్షేపించారు. రాష్ట్రంలో ఏడాది కాలంగా ఉన్న ప్రశాంత వాతావరణానికి అలజడి సృష్టిస్తూ కుట్రలకు తెరలేపుతున్నాడని దుయ్యబట్టారు. రాజకీయ నాయకుడికి ఉండవలసిన ఒక్క లక్షణం కూడా లేని జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని అన్నారు. నాగమల్లేశ్వరరావు మృతికి కారణం జగనేనని తేల్చిచెప్పారు. నాగమల్లేశ్వరరావును బెట్టింగ్?లకు ప్రేరేపించి ఆస్తులకు మించి అప్పులు చేయించారని వ్యాఖ్యానించారు. 2019లో వచ్చిన 151 సీట్లలో ఒక నెంబర్ ఎగిరిపోయి 11సీట్లు



మిగిలాయన్నారు. తాజా కుట్రలతో ఇప్పుడు వచ్చిన 11సీట్లలో వచ్చే ఎన్నికలకు మరో నెంబర్ ఎగిరిపోవటం ఖాయమని గుర్తుచేశారు.

# తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజి తరువాయి

సీఎం, నేను రేపు ఢిల్లీ వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని అన్నారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటిహక్కులకు పెద్ద దెబ్బ అని అన్నారు. గోదావరి-బనకచర్లను పరిశీలించడం రాష్ట్ర హక్కులను కాలరాయడమేనని, పోలవరం-బనకచర్లను మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, పోలవరం-బనకచర్లను తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని అన్నారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తోందని, తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఏపీ వ్యతిరేకించిందని, అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ



సమావేశం ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ చర్యల గోదావరి అవార్డుకు వ్యతిరేకమని, తెలంగాణ వాటా 968 టీఎంసీలలో కట్టుకునే ప్రాజెక్టులను కూడా ఏపీ వ్యతిరేకించిందని అన్నారు. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడా భవిష్యత్‌లో ఎదురుదెబ్బేనని, పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు అధిక నీటి కేటాయింపులను ఏపీ భవిష్యత్‌లో అడుగుతుందని తెలిపారు. మా అభ్యంతరాలను కేంద్రానికి జనవరి 22న చెప్పానని గుర్తు చేశారు. మాకు ఏపీ నుంచి డీపీఆర్ అందలేదని కేంద్రం నుంచి సమాధానం వచ్చిందని, గోదావరి-బనకచర్లపై ముందుకెళ్లొద్దని జల్‌శక్తి శాఖ మంత్రికి మార్చి 3న చెప్పామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో పాటు, బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, బీఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలంగాణ సేన

గురువారం 19 - 06 - 2025

## తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల బోనాల జాతర జిల్లా కన్వీనర్ గా దరపల్లి ప్రవీణ్‌కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూన్ 18 :** తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల బోనాల జాతర జిల్లా కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దరిపల్లి ప్రవీణ్ కుమార్ ను సన్మానిస్తున్న రాష్ట్ర కుమ్మరి సంఘ నాయకులు ఏడుకొండల వెంకటేశం ఆమంచి రాజలింగం.

## రోడ్డు ను పునరుద్ధరించాలని కమిషనర్ కు వినతి



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి 18:** ఆర్టీసీ డిపోకు ఆనుకొని ఉన్న రోడ్డును పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు కాకతీయ కాలనీవాసులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలు సాగుతున్నాయని అన్నారు. ఇటీవల ఈ రోడ్డు ద్వారా రాకపోకలు జరపకుండా ఆర్టీసీ అధికారులు గుంత తవ్వారని అన్నారు. దీంతో, రోజువారి పనులకు వెళ్లేందుకు వేరే మార్గంలో చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారని కాలనీ వాసులు అన్నారు. వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఫోన్ ద్వారా కమిషనర్ సంప్రదించి, రాకపోకలు సాగేందుకు విజ్ఞప్తి చేశారని అన్నారు. దీనిపై స్పందించిన డీఎం గురువారం రోడ్డు పునరుద్ధరణ పనులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, శ్యామ్ , కొలిపాక నవీన్, అమరేందర్ రెడ్డి, రఘు చారి, ప్రశాంత్, తిరుపతి రావు, శ్రీనివాస్, విప్లవ్, సుమన్ పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి



**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐసీసీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ డైరెక్టర్లు పిఎసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ మహిళా , కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. భారతదేశంలోని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను ప్రజలకు అమలు చేయాలని నిరంతరం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు ఆయన జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యం కావాలన్నారు.

## మాజీ చైర్మన్ రాజారాం యాదవ్ కు ఘన స్వాగతం పలికిన మానుకోట విద్యార్థి జేఏసీ నాయకులు



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూన్ 18 :** తెలంగాణ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వామ పక్ష విద్యార్థి సంఘాలను ఐక్యత చేసి ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి జేఏసీలో కీలక పాత్ర పోషించినా రాజారామ్ యాదవ్ మహుబుబాబాద్ విచ్చేసిన సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడ్ల వేణు బుర్ర శీను గౌని భాస్కర్ చిత్తారి సోమన్న బాలాగాని నరేష్ గోవర్ధన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో విశిష్టత - వైద్యులకు "బెస్ట్ డాక్టర్" అవార్డు

### ఆనందిత ఫౌండేషన్ ఘన సత్కారం



**బైంసా/జూన్ 18/తెలంగాణ సేన న్యూస్ :** వైద్య సేవలను సేవాధర్మంగా భావిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందిస్తున్న డా. ఉప్పరి కాశినాథ్ (సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్, బైంసా), డా. అనిల్ కుమార్ జాధవ్ (పెడియాట్రిషియన్) లు ఇటీవల సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "బెస్ట్ డాక్టర్ అవార్డు" అందుకున్నారు. వీరి అసాధారణ సేవలను గౌరవిస్తూ, ఆనందిత ఫౌండేషన్ తరఫున హైదరాబాదులో ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైద్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో వైద్యులకు అభినందనలు తెలియజేశారు.

## రైతులకు బాసటగా రైతు భరోసా

### వానాకాలం ప్రారంభానికి ముందే రూ.112.86 కోట్ల నిధుల జమ

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్/జూన్ 18/తెలంగాణ సేన న్యూస్ :** వానాకాలం సీజన్‌కు ముందే రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం, రైతులకు బాసటగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. వానాకాలం-2025 సీజన్‌కు సంబంధించి నిర్మల్ జిల్లాలో మొత్తం రైతులు 1,86,400 గాను మంగళవారం నాటికీ డిబిటి ద్వారా విజయవంతంగా 1,33,135 మంది రైతులకు రూ. 112. 86 కోట్లు నిధులు నేరుగా రైతుల ఖాతాలో చేరినట్లు వివరించారు. రైతుల బ్యాంకు ఖాతాల వివరాలు రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేసినట్లు, మిగిలిన రైతుల ఖాతాల్లోనూ త్వరలోనే నిధులు జమ కాబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ని ఎకరాలున్నా అన్ని ఎకరాలకు తగిన పెట్టుబడి సాయం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టినట్లు వివరించారు. పెట్టుబడి భారం తగ్గించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ఈ పథకం ప్రభావవంతంగా ఉపయోగపడుతోందని చెప్పారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు గుర్రం గణేష్ జన్మదిన వేడుకలు



**సిద్దిపేట జిల్లా , తెలంగాణ సేన :** జగదేవపూర్ మండలం రాయారం గ్రామానికి చెందిన యువ నాయకుడు గుర్రం గణేష్ జన్మదినం సందర్భంగా బుదవారం ప్రజ్ఞాపూర్ లో జనసేన నాయకుడు రూపేష్ ఆధ్వర్యంలో గుర్రం గణేష్ కు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మొక్కలు నాటారు ఈ సందర్భంగా రూపేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు యువ నాయకుడు గుర్రం గణేష్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం అభిందనీయం అని అన్నారు.

## మాగంటి గోపీనాథ్ అమర్ హై అంటూ నినాదాలు..



**తెలంగాణ సేన న్యూస్: జూబ్లీహిల్స్ జూన్ 18 :** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు శ్రీ మాగంటి గోపీనాథ్ దశదినకర్మ కార్యక్రమం లో నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బీ,ఆర్,ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్పొరేటర్లు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ప్రముఖులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి.పువ్వాడ అజయ్ కుమార్,మాజీ స్పీకర్ మధుసూదనా చారి,దాసోజీ శ్రవణ్,మరియు కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ కార్యకర్తలు కార్పొరేటర్లు దేదీప్య రావు రాజ్ కుమార్ పటేల్.. నాయకులు అభిమానులు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

# దారి కోసం అగ్రకులాలు దళితులను అవమానిస్తూ చేస్తున్న కుట్రను విరమించుకోవాలి

- కులం పేరుతో దూషించి కాళ్లు మొక్కించుకున్న సత్తిరెడ్డిని, ఉదయరాజి రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి
- నక్ష బాటను ఆక్రమించుకున్న అగ్రకుల భూస్వాములకు మద్దతుగా
- దళితుల భూమిని గుంజి దారి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న రెవెన్యూ అధికారుల ప్రతిపాదన విరమించుకోవాలి
- దళితులను నానా బూతులు తిట్టి కాళ్ళు మొక్కించుకున్న కల్కూరి సత్తిరెడ్డి ని, మానసికంగా ఇబ్బందులు పెడుతున్న ఉదయ రాజిరెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలి
- న్యాయం చేయకపోతే ఈ నెల 20 న మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 18 :** దళితుల భూముల నుంచి దారి కోసం అగ్రకులాలు వివక్షత తో అవమానిస్తూ కుట్రలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన కొంపల్లి గంగయ్య, కొంపల్లి శ్రీరాములు, కొంపల్లి స్వామి కి ఇచ్చిన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ, పాలడుగు గ్రామానికి చెందిన కొంపల్లి పోచయ్య 60, 70 సంవత్సరాలుగా సర్వే నెంబరు 81 లోని 4 ఎకరాల పైగా భూమిని కబ్జా కాస్తు లో ఉంటూ, ఆ భూమిలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకొని జీవించార ని, దానిని గుర్తించిన ప్రభుత్వము పోషయ్య కు 1996లో 2 ఎకరాల 32 గుంటల భూమికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పాస్ బుక్కులు కూడా ఇచ్చారని తెలిపారు. పోచయ్యకు సంబంధించిన ముగ్గురు కుమారులైన శ్రీరాములు, గంగయ్య, స్వామిలకు సమానంగా భూమిని పంపిణీ చేయగా కుమారుడు భూమిని సేద్యానికి పనికొచ్చే భూమిని సేద్యం చేసుకుంటు మిగతా భూమిలో తమ పశు వులను మేపు కుంటున్నారని వివరించారు. భూమి పక్కన ఉన్న లోకసాని ఉదయరాజు రెడ్డి, కల్కూరి సత్తిరెడ్డిలకు ఈ భూమిని ఆక్రమించు కోవాలనే వక్రబుద్ధి తో నక్ష బాటను వదిలి దళితులకు ఇచ్చిన భూమి నుంచి దారి కావాలని గత సంవత్సరము కాలంగా నానా ఇబ్బందులు పెడుతున్నారని, కులం పేరుతో అవమానిస్తున్నారని నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. ఇబ్బందులు పెడుతున్న భూ స్వాములను నుంచి రక్షణ కావాలని మా భూమిని కాపాడాలని జిల్లా , మండల స్థాయి అధికారులకు కొంపల్లి గంగయ్య పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, తన బాధను చెప్పుకుంటే దళితుడైన గంగయ్య కు సహకరించ కపోగా మోత్కూరు మండల డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐ లు కొంపెల్లి గంగయ్య కుటుంబాన్ని బెదిరిస్తూ బాట ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. సత్తిరెడ్డి గంగయ్య భూమిలో జెసిపి తెచ్చి తొవ్వ తావుంటే వద్దని గంగయ్య అన్న కొంపల్లి శ్రీరాములు కాళ్లు మొక్కిన కనికరించక పోగా నానా బూతులు కులం పేరుతో తిట్టి ఇబ్బందులు పెట్టిన సత్తిరెడ్డి పై ఇప్పటికైనా చట్టపరమైన చర్య తీసుకోవాలని



నర్సింహ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ దళితులకు రక్షణ లేదని ఆవేదన వెలిబుచ్చారు. చట్టాలు కాపాడవలసిన అధికారులు కూడా అగ్రకుల భూ సాములకే వంత పాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

సెంటు భూమి లేక ప్రభుత్వ భూమి ఆధారంగా బతుకుతున్న గంగయ్య కుటుంబానికి అండగా ఉండవలసిన అధికారులు భూస్వాముల పక్షాన కొమ్ము కాయటం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా గతంలో దత్తప్పగూడెం పొలాలకు వెళ్లడానికి ఉన్న పాత నక్ష బాటను పునరుద్ధరించాలని, దళితుల భూములను తీసుకోవాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను విరమించుకోవాలని లేకపోతే ఈ నెల 20 న దళితులను సమీకరించి మోత్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పట్టీల చంద్రయ్య, రైత్సంగం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, చేనేత సంఘం జిల్లా నాయకులు గుంటోజి శేఖర్, బీఎస్పీ జిల్లా నాయకులు కొంగరి బాలరాజు, బాధితులు కొంపల్లి గంగయ్య, శ్రీరాములు, స్వామి, ముత్తమ్మ, గ్రామ ప్రజలు ముత్తయ్య బుచ్చయ్య స్వామి అంజయ్య ప్రవీణ్, యాదగిరి, ఎడ్ల నరేష్ , గంటపాక రాం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.




**బైంసా/జూన్ 18/తెలంగాణ సేన న్యూస్ :** బుధవారం బైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది.ఇలా బైంసా లో షి టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ గాక రావటానికి కష్టం గా ఉండటాన్ని ఎస్పీ అర్థం చేసుకుని బైంసా కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు నైలు,గోపినాథ్,మల్లేష్ , ఎస్సై లు గౌస్ ఆలం,అశోక్, శంకర్, మహిళా ఎస్ఐ పెర్సిస్ షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

## కుమ్మరుల తొలి బోనం జాతర

### 26 న హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ గుడిలో

### జాతర కన్వీనర్ గా దరిపల్లి ప్రవీణ్ కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 18 :** కుమ్మరు ల తొలి బోనాలను 26 వ తేదీన గురువారం హైదరాబాదు లోయర్ ట్యాంక్ బండ్ శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ గుడి వద్ద నిర్వహిస్తామని , తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి కుమ్మరు లు అధిక సంఖ్యలో తొలి బోనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు తొలి బోనాలను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు . సందర్భంగా కుమ్మరుల తొలి బోనం జాతర కన్వీనర్ గా దారిపల్లి ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నడి కుడి జయంతి రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ల ఆదేశానుసారం తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వీరేశం, రాష్ట్ర వృత్తి దారుల అధ్యక్షులు గుండాల గోవర్ధన్ పాల్గొని తదనంతరం కుమ్మరి తొలి బోనం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. కుమ్మరి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 17 మండలాల కులస్తులకు జిల్లా కార్యవర్గం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. వృత్తిదారులు కులస్తులను ఒక వేదిక దగ్గరకు తీసుకురావడానికి బుధవారం రాష్ట్ర నాయకుల సమక్షంలో అడహాక్ కమిటీ కన్వీనర్ గా దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం కో కన్వీనర్ గా ఓరుగంటి గోపాల్ . కమిటీ సభ్యులుగా డీసీఎం తాదూరి ఆంజనేయులు, చిన్న గారి బలరాం, తాదూరి రాజ్ కుమార్, తాదూరి బాల మల్లయ్య, అల్లం దుర్గా రమేష్, వంగూరి రాజు, విటల్ స్వామి, గుమ్మడెల్లి రమేష్, చిన్నగారి కృష్ణ, మహేష్ ఎన్నుకున్నారు. భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్ యాదగిరిగుట్ట తో పాటు అన్ని మండలాల కుమ్మరి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి..ప్రణవ్..

- ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.
- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారు.
- స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము.
- ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం.



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 18:** గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువు తీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

**దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛంధంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్ద కాలువ కు నిధులు మంజూరు

### ఎమ్మెల్యే కుంభం కు కృతజ్ఞతలు తెలిపిన తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 18 :** పట్టణంలోని 8 వ వార్డ్ గుండా ప్రవహించే మురికి నీటి పెద్ద కాలువకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేపించి పనులు ప్రారంభించడంతో తాజా మాజీ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని నల్లగొండ చౌరస్తా , బ్రహ్మంగారి గుడి పక్క నుంచి వెళ్లే పెద్ద కాలువ సీతానగర్ ఇతర వార్డు ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయించారని తెలిపారు. భువనగిరి పట్టణంలోని మురికి కాలువల నీరు మొత్తం కాల్వ ద్వారా నే వెళ్ళేది అని , గతంలో చిన్న కాలువ లాగా ఉండడం వల్ల మురికి నీరు నిండి రోడ్డు పైకి వచ్చి పాదచారులకు ,వాహన దారులకు ఇబ్బందికరంగా మారడంతో కాలువ ను సుమారు ఆరు నుంచి పది ఫీట్ల వరకు పెంచి నిర్మాణం జరుగుతున్న పనులను మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ సబిత గోపాల్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణీ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 18 :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదల నివాసాల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి కృషితో మంజూరు అయిన కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన 100 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ చేతుల మీదుగా అందించడమైనది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లను చూశాము మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇందిరమ్మ ఇండ్లను చూస్తున్నామని ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు పేర్కొంటూ, నిరుపేదల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ వెంట నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి వెంట నడుస్తామని ఆనంద భాష్పాలతో తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కిన్నర కృష్ణమూర్తి మాజీ ఉపసర్పంచి మౌటమ్ రమేష్ బాబు అన్నార్ అశోక్ చేరాల రోహిత్ వైనాల సాంబయ్య ఆడెపు విజయ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అధికారిగా మహమ్మద్ అక్బర్ అలీ బాధ్యతలు స్వీకరణ



**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన:** నల్గొండ జిల్లా యువజన క్రీడల అధికారిగా మహమ్మద్ అక్బర్ అలీ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తైక్వాండో జిల్లా కార్యదర్శి యాకస్వామి మరియు కోచ్ శంకర్, నాగిరెడ్డి స్వాగతం పలికారు. నల్గొండ జిల్లాను క్రీడలలో అగ్రగామిగా తయారు చేయడానికి అన్ని క్రీడా వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని అక్బర్ తెలియజేశారు.

## నిర్మాణపు పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయండి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 18 :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆదేశించారు. బుధవారం పోచంపల్లి మండలం జబ్లిక్ పల్లి లో నిర్మాణం లో ఉన్నా డబుల్ బెడ్ రూమ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని మౌలిక వసతులను పూర్తి చేయాలని ఎలాంటి పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి, మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గిద్దె కరుణాకర్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 18:** కాలుకు శస్త్ర చికిత్సతో కోలుకుంటున్నా మాజీ ఎంపిటిసి గిద్ది కరుణాకర్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. బుధవారం గిద్దె కరుణాకర్ గృహం కి వెళ్లి ఆత్మస్థైర్యాన్ని నింపారు. జిల్లాలోని తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి మాజీ ఎంపీటీసీ కరుణాకర్ ఇటీవల జరిగిన ప్రమాదంతో ,కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా గిద్దె ను బీర్ల అయిలయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే గాయం నుంచి పూర్తిగా కోలుకుని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్, జూన్ 18 :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని స్థానిక సంస్థల అదన కలెక్టర్ భాస్కరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు మున్సిపాలిటీ కమిషనర్ తో కలిసి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు పెంచాలని తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం మొద లైనందున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే మనం చెట్లు నాటాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టును నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మెప్మా రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ

### జనసేన పార్టీ నాయకులు కొర్ర చందు నాయక్



**దేవరకొండ తెలంగాణ సేన:** దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు, ఎస్బిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ కొర్ర చందు నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలన్నారు. నిబంధనకు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తామన్నారు.స్కూల్స్ ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తన ఇష్ట రాజ్యంగా ఫీజులు దోపిడీకి పాల్పడుతూ విద్యా హక్కు చట్టాన్ని తుట్లు పొడుస్తూ అడ్మిషన్ల ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నారని తెలిపారు. గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయకుండా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం కారణమేమింటని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆర్టిఐ లో తెలియజేయాలన్నారు.పుస్తకాలు యూనిఫామ్ దోపిడీని అరికట్టాలన్నారు.అధిక ధరల వసూలు చేసిన బుక్ స్టాల్ పై చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. జీఎస్టీ బిల్లులు ఇవన్నీ బుక్ స్టాల్స్ పై కమర్షియల్ అధికారులు దృష్టి సారించాలి వెంటనే జిల్లా అధికారులు ఈ విషయాన్ని చొరవ తీసుకొని నియంత్రించాలని చందు నాయక్ అన్నారు.

## గోశాలను పరిశీలన చేసిన కలెక్టర్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 18 :** మల్లా పురం గ్రామ పరిధిలో ఉన్న యాదగిరిగుట్ట దేవస్థాన గోశాల ను పరిశీలన చేసిన కలెక్టర్ హనుమంతరావు

## యాదగిరిగుట్ట దేవస్థాన గోశాల ను పరిశీలన చేసిన కలెక్టర్ హనుమంతరావు


### నర్సంపేట పట్టణంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.





**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పట్టణంలోని 8 వార్డు స్థానికులు వేల్పుల సాంబయ్య ఇటీవల మృతి చెందాగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను కుమారుడు వేల్పుల శ్రీధర్ ని కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకున్నారు.. పట్టణంలోని శాంతినగర్ 7వ వార్డు స్థానికులు గద్దల కొమురయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులు ముగ్గురు కుమారులను పరామర్శించినారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ పట్టణ ప్రచార కార్యదర్శి,మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, బండి ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, ఆకుల ప్రభాకర్, జన్ను సురేందర్, కందికొండ శ్రీను, బగ్గీ రాజు, రాజేందర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !



సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.



**లక్నవరం సరస్సు..**

నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.



**శామీర్‌పేట్ లేక్..**

హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళ్లు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.



**డిండి..**

నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ**



నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి**



ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..**

ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..**

నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

**శ్రీరాం సాగర్..**

హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.

**శ్రీశైలం..**

ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల



ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..**

నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..**

ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.



**అబ్బురపరిచే పార్కులు..**

హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.

# నైట్ టైంలో ఆకలిగా అనిపిస్తుందా.. ఈ విషయాలు తెలుసుకోండి..



చాలామందికి అర్ధరాత్రి ఆకలి వేస్తుంది. ఇది వివిధ కారణాల వల్ల జరగవచ్చు. ముఖ్యంగా రాత్రి మేలుకువగా ఉండేటప్పుడు లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు ఆకలి ఎక్కువగా అనిపిస్తుంది. అలాంటి సమయంలో చాలా మంది చిప్స్, స్వీట్లు వంటి అనారోగ్యకరమైన వాటిని తింటారు. కానీ ఇవి జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అంతేకాక బరువు పెరగడానికి కూడా కారణం అవుతాయి. కాబట్టి, మీకు ఆకలిగా అనిపిస్తే ఈ తేలికపాటి, ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇవి మీ ఆకలిని తీరుస్తాయని, అదే సమయంలో నిద్రకు ఇబ్బంది కలిగించవని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**గోరువెచ్చని పాలు**

రాత్రిపూట ఒక చిన్న గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. పాలలో ట్రిప్టోఫాన్ అనే పదార్థం ఉంటుంది. ఇది మంచి నిద్రకు సహాయపడుతుంది. అలాగే, పాలలో ప్రోటీన్, కాల్షియం కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి కండరాలకు మంచిగా పనిచేస్తాయి. అలాగే ఆకలిని కూడా నియంత్రిస్తాయి. ప్రతి రోజు పడుకునే ముందు 150%-%200 మి.లీ పాలు తాగడం మంచిది.

**గింజలు (బాదం, వాల్‌నట్స్)**

గుప్పెడు బాదం లేదా 2-3 వాల్‌నట్స్ తినడం మంచిది. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. బాదంలో మెగ్నీషియం ఉండటం వల్ల ఇది ఒత్తిడిని తగ్గించి నిద్రకు సహాయపడుతుంది. వీటిని తినడం వల్ల తక్షణమే ఆకలి తగ్గుతుంది. అలాగే రాత్రంతా చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

**అరటిపండు**

అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ b6 ఉంటాయి. ఇవి కండరాలను సడలించడంతో పాటు నిద్రకు సహాయపడతాయి. అరటిపండు ఆకలిని తీరుస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఒక చిన్న అరటిపండు తినవచ్చు. దీనిని పాలతో కలిపి తీసుకుంటే మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

# వానాకాలం సమస్యలకు వేపతో చెక్

భారతీయ సంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు ఉన్న ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. ముఖ్యంగా వానాకాలంలో వచ్చే చర్మ సంబంధిత సమస్యలకు వేపకు మించిన పరిష్కారం లేదని అనుభవజ్ఞులు చెబుతారు. వేప నూనె, ఆకులు, పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను వినియోగించొచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ వంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్‌ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

వైద్యులు చెప్పే దాని ప్రకారం, వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం. వానాకాలంలో ఆక్నే సహజం. తేమ ఎక్కువగా ఉన్నప్పుడు శ్వేదం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినాలతో పూడుకుపోతాయి. ఇది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తాయి. కానీ వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా



బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి సాంత్వన లభిస్తుంది.

చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఫైటోకాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయి.

ఇక సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉంది.

వానాకాలంలో అథ్లెట్స్ ఫుట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే, వేపలోని యాంటీఫంగల్, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.

# తూర్పు కనుమలను కాపాడండి



తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు... తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు, వంకలు ఎండిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించాలి. ఈ వాగు వంకల పరీవాహక ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో వన్య మృగాలు, పలు జాతుల పక్షులు అంతరించిపోయాయి. గిరిజనులకు కూడా అడవి నుంచి వచ్చే ఫలసాయం తగ్గిపోయింది. కేవలం చింత, పనస వంటి అటవీ ఫలసాయం మాత్రమే ప్రస్తుతం గిరిజనులకు లభిస్తోంది. వీరికి ఆదాయం లేకపోవడంతో మనుగడ సమస్య ఏర్పడింది. వీరు ఇప్పుడు మైదానాలకు వలసపోతున్నారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలి. ఉత్తరాంధ్రకు రాబోయే నీటి కొరతను తప్పించాలంటే ఆ వాగు వంకల ప్రవాహాల వెంట మనం అడవులను సృష్టించాలి. విస్తృతంగా పండ్ల మొక్కలను నాటాలి. స్థానికంగా ఉండే మొక్కలతో అడవులను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడినవాళ్లం అవుతాము. కాఫీ ప్లాంటేషన్లకు నీడ కోసం వాడుతున్న సిల్వర్, ఓక్ వంటి విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని తగ్గిస్తే మంచిది. స్థానికంగా పెరిగే తెల్ల మద్ది, నల్ల మద్ది, మామిడి, జామ, ఉసిరి, చింత వంటి మొక్కల ద్వారా అడవులు పెంచి కాఫీ, మిరియాల వనాలను వృద్ధి చేయాలి. తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. జంతువులకు, పక్షులకు ఆహారమూ లభిస్తుంది. తూర్పు మన్యంలో నిమ్మ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి. కాబట్టి నిమ్మ, నారింజ, బత్తాయి, కమల, పంపర పనస వంటి మొక్కలను పెంచాలి. మన్యంలో పండే రాజ్మా చిరుధాన్యాలు వంటి ఉత్పత్తులను కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చవచ్చు. మిరియాలు, కాఫీ, పసుపు, పనస ఆధారంగా మనం విలువ జోడించే సముదాయాలను రూపొందించటం వల్ల వేలాది మంది గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. ఈ మన్యంలో పనస ఎక్కువగా పండేందుకు అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అయితే పనస తక్కువగా పండే రాష్ట్రాల్లో పనస విలువ ఆధారిత ఉత్పత్తుల మీద ఎక్కువ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ విస్తృతంగా పనస పండే తూర్పు మన్యంలో ఈ సౌకర్యాలు గానీ, శిక్షణ గానీ లేదు! స్థానికంగా లభించే వెదురు, కలపతో వస్తువులు, బొమ్మలు తయారు చేయడం గిరిజనులకు నేర్పించాలి. ఇది వారికి ఆదాయాన్ని ఇస్తుంది. పండిన పంటకు విలువ జోడించడం మీద కూడా వారికి శిక్షణనివ్వాలి. వారు తరతరాలుగా ఆచరిస్తున్న కళలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. ఇలా పర్యావరణంపై దృష్టి పెట్టడం ద్వారా నాలుగైదు సంవత్సరాల్లోనే తూర్పు మన్యాన్ని దట్టమైన అడవిగా, వర్షాన్ని గ్రహించే మంచి వనాలుగా మార్చవచ్చు. గిరిజనులున్న భూముల్లో అడవులతో పాటు వ్యవసాయ పర్యాటకాన్ని రూపొందించవచ్చు. ఇప్పటికే ఉన్న పర్యాటకానికి ఈ వ్యవసాయ పర్యాటకం ఊతం ఇస్తుంది. కొత్తగా ఉపాధి అవకాశాలు సృష్టించడానికీ వీలు కలుగుతుంది.

# మీ మెదడుకి పదును ఈ చిత్రం.. గొర్రెపిల్లలో ఉన్న ముఖాలు ఎన్నో చెప్పుకోండి చూద్దాం

అర్ష్‌దీప్ సోని అనే వినియోగదారు ఫేస్‌బుక్‌లో ఒక ఆప్టికల్ భ్రమ చిత్రాన్ని షేర్ చేశారు. ఇది



నెటిజన్లను కలవరపెడుతోంది. మొదటి చూపులో ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్ల చిత్రంలా కనిపిస్తుంది. అయితే కళాకారుడు ఈ చిత్రంలో చాలా మానవ ముఖాలను తెలివిగా దాచిపెట్టాడు. ఈ ముఖాలను కనుగొనగలిగే వారిని మేధావులు అంటారు. ప్రస్తుతం ఒక ఆప్టికల్ భ్రమ చిత్రం సోషల్ మీడియాలో చక్కట్లు కొడుతోంది. ఇది మేథస్సుకి పదును పెడుతుంది. దీనిలో ఇంటర్నెట్ వినియోగదారులు గొర్రెపిల్లలా కనిపిస్తున్న ఆప్టికల్ భ్రమ ఫోటోలో దాగి ఉన్న మానవ ముఖాలను కనుగొనమంటూ సవాల్ విసిరారు. ఇటువంటి ఫోటో పజిల్స్ పరిశీలన నైపుణ్యాలను మెరుగుపరచడమే కాదు మీ విమర్శనాత్మక ఆలోచనను కూడా పెంచుతాయని తెలిసిందే. ఈ ఆప్టికల్ ఇల్యూషన్‌ను అర్ష్‌దీప్ సోని అనే యూజర్ ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. ఇది నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. మొదటి సారి చూస్తే ఈ ఫోటోలో ఉంది ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్లలా కనిపిస్తుంది. అయితే ఇది సాధారణ చిత్రం కాదు. ఇందులో కళాకారుడు చాలా మానవ ముఖాలను కూడా తెలివిగా దాచిపెట్టాడు. వాటిని గుర్తించే వ్యక్తిని మేధావి అని పిలుస్తారు. అయితే ఈ ముఖాలను వెంటనే గుర్తించడం కష్టం. అందుకే దీనిని ఆప్టికల్ భ్రమకు సరైన ఉదాహరణగా పిలుస్తున్నారు. ఈ డ్రాయింగ్‌లో మీరు ఎన్ని దాచిన ముఖాలను కనుగొనగలరనేది నిజమైన సవాలు. మరి మీరు ఈ సవాలును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? ఇప్పుడు క్రింద ఇవ్వబడిన చిత్రాన్ని జాగ్రత్తగా చూసి.. మీరు ఎన్ని ముఖాలను చూశారో మాకు చెప్పండి? మీరు 5 , 10, 15 ముఖాలా అనేవి గుర్తించండి. వాస్తవంగా ఈ ఫోటోలో ఎన్ని ముఖాలు దాగున్నాయో గుర్తించడం నిజమైన సరదా.. అవును నిజంగా ఆ ఫోటోలో దాగున్న ముఖాలను కనుగొనడం ఒక ఫన్నీ ఫీలింగ్..

# ఈ కూరగాయను తక్కువ అంచనా వేయకండి.. ఎన్నో రోగాలకు మందు ఇది..!




అందరూ ఎక్కువగా ఇష్టపడే కూరగాయల లిస్ట్‌లో వంకాయ ఉండకపోవచ్చు. కానీ దీనిలో ఉన్న పోషకాల విలువ మాత్రం చాలా ఎక్కువ. ఇది ఎన్నో వ్యాధులతో పోరాడే శక్తిని సహజంగా ఇవ్వగలదు. దీని రుచి నచ్చక తినని వాళ్లైనా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ప్రతిరోజూ తినే అలవాటు చేసుకుంటారు. రోజువారీ ఆహారంలో మనం ఎన్నో కూరగాయలు వాడుతాం. కానీ కొన్ని సార్లు వంకాయను తినం.. ఎందుకంటే దాని రుచి నచ్చదని అంటాం. కానీ మనం దీన్ని పూర్తిగా తినకపోవడం ఆరోగ్యానికి ఉపయోగపడే గొప్ప ఔషధాన్ని దూరం చేసుకున్నట్లే అవుతుంది. వంకాయలో ఫైటోన్యూట్రియంట్స్ అనే రసాయనాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి మెదడులోని నర కణాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. దాని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మతిమరుపు తగ్గుతుంది. ఇందులో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల రోజూ తింటే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలం తగ్గకుండా ఉండాలంటే వంకాయ మంచి సహాయం చేస్తుంది. వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ శరీరంలోని కణాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడి.. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. వంకాయలో ఐరన్ ఉండటం వల్ల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (ఎనిమియా) సమస్యలను తగ్గించవచ్చు. నీరసంగా, అలసటతో ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. డయాబెటిస్ ఉన్నవారు కూడా వంకాయ తినవచ్చు. ఇందులో ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. వంకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల మాటల ప్రకారం.. వంకాయ నిద్రలేమి లాంటి సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని అధిక వేడిని తగ్గించి, తల నొప్పి, మలబద్ధకం, గొంతులో గరగర, వాంతులు, శరీరంలో వాపులు, వాత రోగాలకు ఉపశమనం ఇస్తుంది. మొదటి దశలో ఉన్న కిడ్నీ రాళ్లను కరిగించే గుణం కూడా దీనిలో ఉంది. ఈ కూరగాయను మీరు ఇష్టపడకపోయినా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం విస్మరించలేనివి. రోజూ వంకాయను తక్కువ మోతాదులో ఆహారంలో చేర్చడం ద్వారా మన ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుచుకోవచ్చు.

# కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!











మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

**ఉబ్బిన కళ్లు :** కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

**అస్పష్టమైన కంటి చూపు :** మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

**కళ్లు పొడిబారడం :** కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

**కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం :** కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులివే.. జాగ్రత్త లేకపోతే కష్టమే!









వర్షకాలం వచ్చిందంటే చాలా వ్యాధులు దండయాత్ర మొదలు పెడుతాయి. వాతావరణంలో మార్పులు, అధిక తేమ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మనం తీసుకునే ఆహారం, నీరు ద్వారా వైరస్ సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటారు వైద్య నిపుణులు.ముఖ్యంగా ఈ సీజన్‌లో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి. కాగా ఈ వర్షకాలంలో వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

టైఫాయిడ్ వర్షకాలంలో టైఫాయిడ్ ఫీవర్ అనేది ఎక్కువగా వస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో కలుషితమైన నీరు, సాల్మొనెల్ల టైఫీ బ్యాక్టీరియా వలన ఈ విష జ్వరం వస్తుంది. కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు ద్వారా ఈ బ్యాక్టీరియా అనేది వేగంగా వ్యాపిస్తుందంట. టైఫాయిడ్ వస్తే విపరీతమైన జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.కొన్ని సార్లు ఇది ప్రాణానికి కూడా ముప్పు తీసుకొస్తుంది. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల అస్సలే అశ్రద్ధ చేయకూడదంట.

కలరా , విరేచనాలు : కలరా వ్యాధి అనేది కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ప్రదేశాల వలన త్వరగా వ్యాప్తిచెందుతుంది. ముఖ్యంగా వర్షకాలంలో చాలా మంది దీని బారినపడుతుంటారు. అందుకే కలరా, విరేచనాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు.


లెప్టోస్పిరోసిస్ :ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ముఖ్యంగా ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. భారీ వర్షపాతం, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా ఫామై ఈ వ్యాధి వ్యాపిస్తుంటుంది. దీని వలన జ్వరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తుంటాయి.

డెంగ్యూ, మలేరియా :వర్షకాలంలో వచ్చే అంటు వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా కూడా ఒకటి. ఇవి నీరు నిలిచి ఉండటం, అపరిశుభ్రమైన వాతావరణం, దోమలు, కలుషిత ఆహారం తినడం వలన వస్తాయి. చాలా వరకు వర్షకాలం ప్రారంభైన కొన్ని రోజుల్లోనే ఈ కేసులు విపరీతంగా పెరిగిపోతుంటాయి. దీని లక్షణాలు చూస్తే మొదట చలి జ్వరంతో చిన్నగా మొదలై, తీవ్రంగా జ్వరం వస్తుంటుంది. తలనొప్పి, బలహీనత, అలసట ఏర్పడుతాయి.

చికున్‌గున్యా :వర్షకాలంలో వచ్చే వ్యాధుల్లో చికున్ గున్యా ఒకటి. ఇది అపరిశుభ్రత వాతావరణం, కలుషిత ఆహారం వలన వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారిలో కాళ్లు ఉబ్బడం, కాళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా ఇది దోమ ద్వారా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి వచ్చిన వారు దీర్ఘకాలికంగా కూడా ఈ సమస్యలు ఎదర్కొనే అవకాశం ఉంటుందంట.

## ప్రపంచంలో రాత్రి లేని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా?

# ఆ దేశ అందాలు చూడానికి రెండు కళ్ళు చాలవు సుమా..



పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. ప్రపంచంలో చాలా ప్రదేశాలు రహస్యాలతో నిండి ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రపంచంలో వాటి ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. వాటిని చూడటానికి , వాటి గురించి తెలుసుకోవడానికి ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు. రాత్రి లేని దేశం ఉందని మీకు తెలుసా. ప్రజలు సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపే ఇతర దేశాలలో ఒకటి నార్వే. ఈ దేశంలో రాత్రి ఉండదు. ఇక్కడ సూర్యుడు 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ ప్రదేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఈ రోజు తెలుసుకుందాం. 40 నిమిషాలు మాత్రమే అస్తమించే సూర్యుడు నార్వే యూరోపియన్ ఖండానికి ఉత్తరాన ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కారణంగా ఇక్కడ చాలా చల్లగా ఉంటుంది. ఈ దేశంలో సూర్యుడు 76 రోజులు అస్తమించడు. దాదాపు రెండున్నర నెలలు, ఇక్కడ రాత్రి 40 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఇక్కడ సూర్యుడు అర్ధరాత్రి 12:40 నుంచి 1:30 గంటల మధ్య దాదాపు 40 నిమిషాలు అస్తమిస్తాడు. అందుకే నార్వేని అర్ధరాత్రి సూర్యుని భూమి అని పిలుస్తారు అని పిలుస్తారు. ప్రజలు పండుగ జరుపుకుంటారు నార్వే ప్రజలు మిడ్‌నైట్ సన్‌ను పండుగగా జరుపుకుంటారు. అర్ధరాత్రి బీచ్‌ను సందర్శించడానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. ఇది మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి సూర్యుడిని చూడటానికి ట్రెక్కింగ్‌కు కూడా వెళతారు. ఈ సమయం ఆ దేశ ప్రజలకు చాలా ప్రత్యేకమైనది. అందమైన దృశ్యాలు నార్వే దేశంలో అందాలకు కొదవ లేదు. ఇక్కడి అందం ఎంతగా ఉంటుందంటే.. అర్ధరాత్రి బోటింగ్, ట్రెక్కింగ్ చేస్తూ ప్రజలు ఇక్కడ తిరుగుతారు. చాలా దూరం నుంచి వచ్చే పర్యాటకులు ప్రతి సంవత్సరం ప్రజలు నార్వేజియన్ నగరమైన ట్రోమ్సోకు ఉత్తర దీపాలను చూడటానికి వస్తారు. దీనిని అరోరా బోరియాలిస్ అని కూడా పిలుస్తారు. ఈ దీపాలను చూడటానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య ఉంటుంది. ఎందుకంటే ఈ సమయంలో రాత్రులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్యుడు అస్తమించడు. ఇక్కడ దాదాపు 24 గంటలూ సూర్యరశ్మిని ఆస్వాదించవచ్చు.



# ఆపరేషన్ దుర్గం చెరువు



సైకో ఇచ్చిన వన్ మినిట్ టాస్క్‌ను సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశాడు ఇన్‌స్పెక్టర్ రుద్ర.ఇంతలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీద ఓ పిల్లాడు వేలాడుతున్నట్టు రుద్రకు సమాచారం వచ్చింది. దీంతో టీమ్‌తో అక్కడికి ప్రయాణమయ్యాడు. దారిలో వెళ్తున్న రుద్రకు 'ఆ పిల్లాడిని మామూలుగా వదిలేస్తే కిక్ ఏముంది చెప్పు??' అన్న సైకో మాటలే మెదడులో గిర్రున తిరుగుతున్నాయ్. అంటే, నెక్ట్స్ విడిచిపెట్టే పిల్లాడిని అంత ఈజీగా సైకో వదిలిపెట్టడని అర్థమైపోయింది. పది నిమిషాల్లో దుర్గం చెరువు వచ్చింది. కేబుల్ బ్రిడ్జి మీదినుంచి ఓ పెద్ద సంచిలో ఓ పిల్లాడిని ఎవరో వేలాడదీశారు. అయితే, సంచిలో ఎలాంటి కదలికలూ కనిపించలేదు. బ్రిడ్జి మీదినుంచి వేలాడుతున్న పిల్లాడిని ఎందుకు పైకి లాగలేదని రుద్ర అక్కడ ఉన్న సిబ్బందిని గద్దించాడు. దీంతో సంచికి కట్టిన తాడు మొదట్లో ఓ లెటర్ అతికించి ఉందన్న విషయాన్ని రుద్రకు చెప్పారు అక్కడి కానిస్టేబుల్స్. బ్రిడ్జ్ మీదికి ఏ వాహనాలూ రాకుండా ట్రాఫిక్‌ను మళ్లించి ఆ లెటర్ చదవడం ప్రారంభించాడు.

'హలో రుద్రా.. పిల్లల్లో ఒకడిని ఈ సంచిలో పెట్టి వేలాడదీసింది నేనే. సీసీటీవీ ఫుటేజీ వగైరా అంటూ టైమ్ వేస్ట్ చేసుకోకుండా నేను ఇచ్చే రెండు పజిల్స్‌ను నిమిషంలో సాల్వ్ చెయ్యి. ఒకవేళ జవాబు తప్పుగా చెప్పినా లేక, ఇన్‌టైమ్‌లో ఆన్సర్ చేయలేకపోయినా.. పిల్లాడికి కట్టిన తాడు దానంతట అదే ఊడిపోతుంది. పిల్లాడు అంతెత్తు నుంచి నీటిలో పడిపోతాడు. పాపం.. మత్తులో ఉన్నాడు కదా.. ఈత కొట్టే అవకాశం కూడా ఉండదు. మరో విషయం.. నీ పోలీసు బుద్ధితో ఇప్పుడే పిల్లాడిని విడిపించుకోవాలని చూస్తావేమో! ఆ ప్రయత్నం చేస్తే.. అబ్బాయే కాదు.. మొత్తం బ్రిడ్జి పేలిపోతుంది. మరి ఈ 'ఆపరేషన్ దుర్గం చెరువు'ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేస్తావా?' అంటూ లెటర్ ముగించాడు సైకో. ఇంతలో ఆకాశం నుంచి ఓ డ్రోన్ ద్వారా ఓ లెటర్ రుద్ర ముందు పడింది. దాన్ని తెరిచి చదవడం ప్రారంభించాడు రుద్ర. 'మిస్టర్ రుద్రా.. ఇప్పుడు టైమ్ రాత్రి 10.20 గంటలు. 10.30 గంటల నుంచి 10.31 గంటల వరకూ అంటే ఒక్క నిమిషంలో నేను అడిగే పజిల్‌కు నువ్వు ఆన్సర్ చేయాలి. క్వశ్చన్లు సరిగ్గా 10.30 గంటలకు ఈ డ్రోన్ నుంచి ఓ లెటర్ రూపంలో కింద పడతాయి. నువ్వు ఆన్సర్స్‌ను డ్రోన్‌లోని వాయిస్ రికార్డర్‌కు వినిపించేంత గట్టిగా ఒక్క నిమిషంలో చెప్పాలి. సమాధానం కరెక్ట్ అయితే.. పిల్లాడు, బ్రిడ్జి రెండూ సేఫ్.. లేదంటే.. పిల్లాడు, బ్రిడ్జ్ రెండూ ఫినిష్! వెయిట్ ఫర్ మై క్వశ్చన్స్' అని రాసి ఉంది. దీంతో రుద్ర హార్ట్‌బీట్ మరింతగా పెరిగింది. సమయం.. రాత్రి 10.30 గంటలు. డ్రోన్ నుంచి ఓ లెటర్ కిందపడింది. అందులో ఇలా ఉంది.. 'రుద్రా.. మొదటి ప్రశ్న.. సునందకు నలుగురు కూతుళ్లు. ప్రతీ కూతురికి ఒక బ్రదర్ ఉన్నాడు. ఇప్పుడు సునందకు ఎంతమంది పిల్లలు ఉన్నారో.. సంచిలో ఉన్న ఈ అబ్బాయి ఇంట్లో కూడా అంతమంది ఉంటారు. ఈ అబ్బాయి ఎవరి కొడుకు? రెండో ప్రశ్న.. కుడి చెయ్యి చేసే ప్రతీ పనిని.. ఎడమ చెయ్యి కూడా చేయగలదు. అయితే ఒక్కపని తప్ప. అదేంటో గట్టిగా అరిచి చెప్పు' అని ఉంది. ప్రశ్నలు చదవడానికే అర నిమిషం పూర్తయింది. దీంతో అప్రమత్తమైన రుద్ర.. ఐదుగురి పిల్లల పేరెంట్స్‌ను వెంటనే పిలిచి.. ఎవరింట్లో ఎంతమంది ఉంటారో అడిగాడు. మొదటి వ్యక్తి 8, రెండో వ్యక్తి 9, మూడోవ్యక్తి 5, నాలుగో వ్యక్తి 6, ఐదో వ్యక్తి ఏడుగురు అని సమాధానం చెప్పారు. దీంతో సంచిలో ఉన్న పిల్లాడు ఎవరి కొడుకో రుద్ర గట్టిగా అరిచి చెప్పాడు. ఇంకో పది సెకండ్ల టైమ్ మాత్రమే మిగిలి ఉంది. కుడి చెయ్యి-ఎడమ చెయ్యి పజిల్‌కు ఆన్సర్ ఏంటో రుద్రకు స్ఫురించట్లేదు. ఏమైతుందోనని అంతా ఒకటే టెన్షన్. ఇంతలో ఏదైతే అదైందని తాను అప్పటికప్పుడు అనుకొన్న ఆన్సర్‌ను గట్టిగా అరిచి చెప్పాడు రుద్ర. అయితే, గాలి గట్టిగా వీయడంతో వాయిస్ రికార్డర్‌కు ఆ శబ్దం వినబడలేదు. దీంతో మరో మూడు సెకండ్లు ఉందనగా.. రుద్ర మళ్లీ గట్టిగా అరిచి రెండో పజిల్ ఆన్సర్ చెప్పాడు. టైమ్ పూర్తయ్యింది. తాను చెప్పిన ఆన్సర్లు కరెక్ట్.. అవునా? కాదా? అని రుద్రతో పాటు అందరూ టెన్షన్‌తో ఎదురు చూస్తున్నారు.

రెండు నిమిషాల తర్వాత మరో డ్రోన్ అక్కడికి వచ్చి ఓ లెటర్‌ను కిందకు విసిరేసింది. 'బ్రిలియంట్ రుద్ర. నా రెండు పజిల్స్‌కు నువ్వు కరెక్ట్‌గా ఆన్సర్ చేశావ్. సో.. ఆపరేషన్ దుర్గం చెరువు సక్సెస్. ఇక ఈ పిల్లాడిని నువ్వు తీసుకెళ్లొచ్చు. అయితే, ఈ పిల్లాడిని నువ్వు వాళ్ల ఇంటికి తీసుకెళ్తావా? లేక శ్మశానానికా? మరిన్ని వివరాల కోసం.. నీ మొబైల్‌లో మెసేజ్ చూడు' అని ఆ లెటర్‌లో ఉంది. అది చదవగానే రుద్ర కాళ్లకింద భూకంపం వచ్చినంత పనైంది. అంతలోనే ఓ ఇంటర్నెట్ స్పామ్ నంబర్ నుంచి అప్పుడే రుద్ర ఫోన్‌కు మెసేజీ డెలివరీ అయ్యింది. కంగారుగా ఓపెన్ చేశాడు రుద్ర 'హాయ్ రుద్రా.. టెన్షన్ అంటే ఏంటో మొదటిసారి చూస్తున్నావా? ఇది జస్ట్ ఫస్ట్ రౌండ్ మాత్రమే. అసలు ఆట ముందు ఉంది. ఈ పిల్లాడికి నేను ఓ ఇంజెక్షన్ ఇచ్చా. అయితే, ఎలాంటి విషాన్ని, మందును, కనీసం నీళ్లను కూడా నేను ఆ బాబు ఒంట్లోకి ఎక్కించలేదు. అయినప్పటికీ కొద్దిసేపట్లో అతను చనిపోతాడు. అసలేం జరిగిందో టెస్టులు చేసి డాక్టర్లు తెలుసుకొనే లోపే పిల్లాడి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. అందుకే, ఈ బాబును డైరెక్టుగా శ్మశానానికి తీసుకుపో.. లేదు. కాపాడతా అంటావా? అయితే, నా ఇన్ఫర్మేషన్‌లోనే ఆన్సర్ ఉంది. దమ్ముంటే కాపాడుకో' అని ఆ మెసేజీలో ఉంది. దీంతో కంగారు పడిపోయిన రుద్ర.. హుటాహుటిన పిల్లాడిని హాస్పిటల్‌కు తీసుకెళ్లాడు. టెస్టులకు సమయం పడితే, పిల్లాడి ప్రాణాలకే ప్రమాదం అని గ్రహించిన రుద్ర.. సైకో ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌ను డీకోడ్ చేసి అసలు సమస్యేంటో డాక్టర్స్‌కు చెప్పాడు. దీంతో ఆ డైరెక్షన్‌లోనే టెస్టులు చేసిన వైద్యులు సమస్య అదే అని కనిపెట్టారు. సకాలంలో వైద్యం చేయడంతో పిల్లాడు ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. ఇంతకీ, సైకో అడిగిన రెండు పజిల్స్‌కు సమాధానమేంటి? పిల్లాడికి సైకో ఏ ఇంజెక్షన్ ఇచ్చినట్టు? దాన్ని రుద్ర ఎలా కనిపెట్టినట్టు??

**సమాధానం:** మొదటి పజిల్‌లో సునందకు నలుగురు కూతుళ్లు అని సైకో చెప్పాడు. ప్రతీ కూతురికి ఒక బ్రదర్ అని కూడా చెప్పాడు. అంటే ఈ లెక్కన సునందకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు. అంటే సునందకు మొత్తం ఐదుగురు సంతానం. మూడో వ్యక్తి ఐదుగురు అన్నాడు. అంటే అతనే పిల్లాడి తండ్రి. ఇక, రెండో పజిల్‌లో కుడి చెయ్యి చేసే ప్రతీ పనిని.. ఎడమ చెయ్యి కూడా చేయగలదు. అయితే ఒక్కపని తప్ప అని సైకో అడిగాడు. ఎడమ చెయ్యి తన మోచేతిని తాకలేదు. అయితే, కుడి చెయ్యి ఎడమ చెయ్యి మోచేతిని తాకగలదు. ఇదే ఆన్సర్. దీన్ని రుద్ర కరెక్ట్‌గా చెప్పాడు. ఇక, ఎలాంటి విషాన్ని, మందును, కనీసం నీళ్లను కూడా లేని ఇంజెక్షన్‌ను పిల్లాడికి ఇచ్చానని సైకో చెప్పాడు. అంటే పిల్లాడికి సైకో ఎయిర్ ఎంబ్లాయిజమ్ (రక్త నాళాల్లోకి గాలిని ఎక్కించడం) చేశాడని రుద్ర కనిపెట్టాడు. డాక్టర్లకు ఆ విషయాన్ని చెప్పడంతో సకాలంలో చికిత్స అంది పిల్లాడు బతికి బయటపడ్డాడు.

# బంజారాలకు పదవేది?



ఇరవై ఏండ్ల పోరాట ఫలితంగా బంజారాలకు 1976లో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు దక్కాయి. నాటి నుంచి కాంగ్రెస్ పాలనలో మంత్రిమండలికి బంజారా జాతి ప్రాతినిధ్యం వహించింది తొమ్మిదేండ్ల ఐదు నెలలు మాత్రమే. టీడీపీ పదిహేడు ఏండ్ల పాలనలో 1989లో ఎన్టీ రామారావు మంత్రివర్గంలో అజ్మీరా చందులాల్‌కు మంత్రిగా అవకాశం దక్కింది. ఆ తర్వాత 1995-2004 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడూ బంజారా జాతికి తన మంత్రిమండలిలో అవకాశం ఇవ్వలేదు. ఇప్పుడు ఆయన దారిలోనే తన శిష్యుడు రేవంత్‌రెడ్డి కూడా నడుస్తుండటం గమనార్హం. తెలంగాణలో సుమారు ఏడు శాతం జనాభా ఉన్న బంజారాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేని సందర్భాలు రెండే రెండు. ఒకటి, చంద్రబాబు హయాంలో, రెండు ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో. బంజారా ఓట్లను వాడుకొని అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు బంజారాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. తన మంత్రిమండలిలో బంజారాలకు అవకాశం ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం. పద్నాలుగేండ్ల పాటు తెలంగాణ ఉద్యమంలో బంజారా జాతి కేసీఆర్ వెన్నంటే నిలిచింది. ఆ తర్వాత కూడా పదేండ్ల పాటు గిరిజన బిడ్డలు గులాబీ జెండాకు అండగా నిలబడ్డారు. ఈ విషయాన్ని గ్రహించిన కేసీఆర్ రెండు పర్యాయాలు తన మంత్రివర్గంలో బంజారాలకు అవకాశం కల్పించారు. మొదటి పర్యాయం అజ్మీరా చందులాల్, బీఆర్ఎస్ రెండోసారి అధికారం చేపట్టాక సత్యవతి రాథోడ్ మంత్రులుగా బంజారా జాతికి ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరు కలిసి ఏడేండ్ల 9 నెలల పాటు మంత్రులుగా సేవలందించారు.

బీఆర్ఎస్ పాలనలో బంజారాల అభ్యున్నతికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు. ప్రభుత్వం తరఫున నిధులు కేటాయించి బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. బంజారాహిల్స్‌లో సేవాలాల్ పేరిట ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించారు. 'మా తండాలో మా రాజ్యం' కలను సాకారం చేస్తూ తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం పాలనకు పునాది వేశారు. ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచారు. ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా రిటైర్డ్ ఐఏఎస్ రామచంద్ర తేజావత్‌ను నియమించారు. గవర్నర్ కోటాలో రాములు నాయక్‌కు ఎమ్మెల్సీగా అవకాశమి చ్చారు. నాతోపాటు గాంధీ నాయక్, వాలియా నాయక్‌లకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించారు. టీఎస్‌పీఎస్సీ సభ్యులుగా డాక్టర్ చంద్రావతి రమావత్ ధన్‌సింగ్ నాయక్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా రాంబల్ నాయక్, రాంబాబు నాయక్, సమాచార కమిషనర్‌గా గుగులోతు శంకర్ నాయక్‌లకు అవకాశం ఇచ్చి బంజారా జాతిని గౌరవించారు. అంతేకాదు, 70 ఏండ్ల స్వతంత్ర భారత్‌లో ఎన్నడూ వెలుగులకు నోచుకోని తండాల్లో 24 గంటల కరెంట్‌ను సరఫరా చేశారు. రాష్ట్రంలోని 58 నియోజకవర్గాల్లో బంజారా ఆత్మగౌరవ భవనాలను నిర్మించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు నిర్మించి గిరిజన జాతి ఉన్నతికి తోడ్పడ్డారు. నాలుగు లక్షల ఎకరాల పోడు పట్టాలు పంచిపెట్టిన కేసీఆర్‌ను బంజారా జాతి ఎప్పటికీ మర్చిపోదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలను నమ్మి, ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై అందరిలాగానే గిరిజన జాతి కూడా మోసపోయింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పడటంలో 30-45 నియోజకవర్గాల్లోని గిరిజనుల ఓట్లు కీలకపాత్ర పోషించాయి. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం నేడు తన మంత్రిమండలిలో బంజారాల గళం లేకుండా చేశారు. కేసీఆర్ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి, గిరిజనులను నమ్మించి మోసం చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు యావత్ బంజారా జాతి సిద్ధంగా ఉన్నది.

# నోటి క్యాన్సర్ హెచ్చరికలు



ప్రపంచవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. నోరు, పెదవులు, నాలుక, గొంతు భాగాల్లో నోటి క్యాన్సర్ ప్రభావం చూపుతుంది. ఏటా వేలాది మంది ఉసురు తీస్తున్నది. తొలి దశలో వ్యాధిని గుర్తించడమే చికిత్సకు, రోగి త్వరగా కోలుకోవడానికి కీలకంగా నిలుస్తుంది. లక్షణాలు గుర్తించకపోతే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యమైపోతుంది. కాబట్టి, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవడానికి కొన్ని హెచ్చరికలు కనిపిస్తాయి. వాటినినిర్లక్ష్యం చేయకూడదు.

**నోట్లో పుండ్లు :** నోట్లో ఏర్పడిన పుండ్లు రెండు వారాల్లోగా తగ్గకపోతే అనుమానించాల్సిందే. అయితే, కొన్నిసార్లు పుండ్లు త్వరగా తగ్గిపోయినప్పటికీ, క్యాన్సర్ మాత్రం అలాగే ఉండిపోతుంది. ఈ పుండ్లు పెదవులు, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగంలో కనిపిస్తాయి. వీటినుంచి రక్తం కారొచ్చు. లేదంటే ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దంత వైద్యుణ్ని కలిసి పరీక్ష చేయించుకోవడం వ్యాధిని తొలిదశలో గుర్తించడానికి వీలు కనిపిస్తుంది.

**మొద్దుబారడం, నొప్పి :** నోట్లో ఎడతెగకుండా నొప్పి, మొద్దుబారినట్టు ఉండటం, నోరు, గొంతు, పెదవుల భాగాల్లో మంటగా అనిపించడం నోటి క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు. వీటిని సాధారణంగా దంత సమస్యలుగానో, నరాల సమస్యలుగానో పొరబడుతుంటారు.

**మింగడంలో ఇబ్బంది :** మింగడం, నమలడం, నాలుక, దవడ కదపడంలో ఇబ్బందిగా ఉంటే తేలిగ్గా తీసుకోకూడదు. ఇది నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతం కావొచ్చు. గొంతులో గడ్డలా అనిపిస్తుంది. దీంతో ఆహారం లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కానీ, ఎక్కువ రోజులు సమస్య కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

**నోటి దుర్వాసన :** నోటి దుర్వాసనను చాలామంది మామూలు విషయంగా భావిస్తారు. అయితే, ఇది ఎక్కువ కాలంపాటు కొనసాగితే జాగ్రత్త వహించాలి. నోటి దుర్వాసన నోటి క్యాన్సర్‌కు తొలిదశ సంకేతం కూడా అవ్వొచ్చు.

**గడ్డలు, వాపులు :** నోరు, మెడ, దవడల్లో గడ్డలు, మందపాటి ప్యాచెస్, వాపు లాంటివాటిని అంతగా పట్టించుకోరు. తెలుపు, ఎరుపు ప్యాచ్‌ల రూపంలో నోటి క్యాన్సర్ లక్షణాలు బయల్పడతాయి. గడ్డల రూపంలోనూ ఉంటాయి. కాబట్టి, క్రమం తప్పకుండా నిపుణులను సంప్రదిస్తే నోటి క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించవచ్చు.

**తగ్గించుకోవడం ఎలా :** ఒక లక్ష మందిలో 11 మందికి వారి జీవితకాలంలో నోటి క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పు ఉంటుంది. పురుషుల్లో ఈ రిస్క్ ఎక్కువ. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి.

**ధూమపానం:** పొగాకు ఏ రూపంలో తీసుకున్నా నోటి క్యాన్సర్ రావొచ్చు. కాబట్టి, పొగతాగడం, జర్దాలాంటివి తినడం పూర్తిగా మానేయాలి.

**మద్యపానం:** నోటి క్యాన్సర్ సహా అన్ని రకాల క్యాన్సర్లు ఆల్కహాల్ సేవనం ద్వారా వస్తాయి. కాబట్టి పరిమితికి మించిన మద్యపానం మంచిది కాదు.

పెదవులకు సన్‌బ్లాక్: సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల (యూవీ రేస్) బారినుంచి కాపాడుకునేందుకు పెదవులకు సన్‌బ్లాక్ అప్లయి చేయడం ద్వారా నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవచ్చు.

**హెచ్‌పీవీ నుంచి రక్షణ:** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) కూడా నోటి క్యాన్సర్‌కు ఓ కారణం. టీకాలు, ఇతర జాగ్రత్తల ద్వారా హెచ్‌పీవీ బారినపడకుండా చూసుకోవాలి.

**ఆరోగ్యమే మహాభాగ్యం :** క్రమం తప్పకుండా దంతాల పరీక్ష చేయించుకోవాలి. దంత వైద్యులు నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతాలను గుర్తించగలుగుతారు. తొలిదశలో గుర్తించడమే చికిత్సలో కీలకం. కాబట్టి, లక్షణాలను గమనించిన వెంటనే వైద్య సహాయం పొందాలి. తరచుగా స్క్రీనింగ్ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలి. నోటి ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలను భోజనంలో చేర్చుకోవాలి.

# ఆధునాతన పంట విధానాలతో అధిక దిగుబడులు : వ్యవసాయ శాస్త్రవేత్తలు



ఆధునాతన పంట విధానాలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియా, సుధీర్, శ్రీకృష్ణ, దిలీప్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రధానంగా రైతులలో అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతికత, స్థిరమైన వ్యవసాయ విధానాల ద్వారా దిగుబడిని, ఆదాయాన్ని పెంచవచ్చని వివరించారు. అధిక దిగుబడి, అధిక లాభం కలిగించే తోటల సాంకేతికతలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతికత ప్రయోగాలపై రైతులకు వివరించారు. వ్యవసాయం, వనరుల సమర్థ వినియోగం, పంట ఆరోగ్యంపై నిఘా, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలు, మెరుగైన వ్యవసాయ విధానాల గురించి నిపుణులు వివరించారు. ఇందులో ముఖ్యంగా రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, ఏఈవో గీత, ఉద్యానవన శాఖ అధికారి కీర్తికృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..? అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!



పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

## రోజుకు ఎంత తాగాలి..?

పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.

## విటమిన్ సి అందేలా..

పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు. లేదంటే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది.

## వీరు తాగకూడదు..

కిడ్నీ స్టోన్లు ఉన్నవారు లేదా మూత్రాశయం, కిడ్నీ సమస్యలు ఉన్నవారు పాలకూర జ్యూస్‌ను తాగకూడదు, పాలకూరను కూడా తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు కూడా ఈ జ్యూస్‌ను తాగకూడదు. కొందరికి ఫుడ్ అలర్జీలు ఉంటాయి. అలాంటి వారు డాక్టర్ సూచన మేరకు పాలకూర జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. పాలకూర జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

# క్యాబేజీ మామిడికాయ పచ్చడి

## కావలసిన పదార్థాలు



**క్యాబేజీ తురుము:** కప్పు
**మామిడి తురుము:** రెండు మూడు టేబుల్ స్పూన్లు
**నూనె:** మూడు టీస్పూన్లు
**ఆవాలు:** టీస్పూను
**ధనియాలు:** టీస్పూను
**మెంతులు:** అర టీస్పూను
ఎండు మిరపకాయలు: రెండు
**ఇంగువ:** చిటికెడు
**పసుపు:** చిటికెడు
**కొత్తిమీర:** నాలుగు రెబ్బలు
**పచ్చిమిరపకాయలు:** రెండు (ఇష్టాన్ని బట్టి)
**ఉప్పు:** తగినంత

## తయారీ విధానం

కాస్త మీడియం సైజు క్యాబేజీ ముక్కను తీసుకుని ఒక కప్పు అయ్యేంత తురిమి పక్కకు పెట్టుకోవాలి. అలాగే పచ్చి మామిడి ముక్కను తీసుకుని రెండు మూడు స్పూన్ల తురుముగా చేసుకొని పక్కకు పెట్టాలి. పొయ్యి మీద బాణలి పెట్టి అందులో ఆవాలు, ధనియాలు, మెంతులు, ఎండు మిరపకాయలు వేసి వేగాక కాస్త ఇంగువ కూడా జోడించి దినుసులన్నిటినీ ఒక ప్లేట్‌లోకి తీసి ఆరబెట్టాలి. తర్వాత అదే నూనెలో ఇందాక పక్కన ఉంచిన క్యాబేజీ, మామిడి తురుమును వేసి, ఉప్పు, పసుపు కూడా జోడించి కాస్త మగ్గనిచ్చి పొయ్యి ఆపేయాలి. ఈ లోపు ఇందాక చేసి పెట్టుకున్న పోపుని మిక్సీలో వేసి కాస్త బరకగా పొడిబట్టి, ఈ తురుములో వేయాలి. కావాలనుకుంటే పచ్చిమిరపకాయ ముక్కలు కూడా కలిపి, చివర్లో తరిగిన కొత్తిమీరను చల్లుకుంటే ఎండకాలపు ప్రత్యేకమైన మామిడి, క్యాబేజీ పచ్చడిని పుల్లపుల్లగా లాగించేయొచ్చు!

## ఆర్బీఐ డెడ్‌లైన్‌కు ముందే.. ఏటీఎంలలో పెరిగిన రూ.100, రూ.200 నోట్ల లభ్యత



ఏటీఎమ్‌లలో రూ.100, రూ.200 నోట్ల లభ్యత పెరిగింది. ప్రజలకు రూ.100, రూ.200 నోట్లు మరింత అందుబాటులో ఉండేలా ఏటీఎమ్‌లలో ఆయా డినామినేషన్ నోట్లలభ్యతను పెంచాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే ఆదేశించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 30 నాటికి ఈ నోట్ల లభ్యత పెంచాలని ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసింది. దశల వారీగా ఈ ఆదేశాలను అమలు చేయాలని బ్యాంకులు, వైట్ లేబుల్ ఏటీఎమ్ ఆపరేటర్లకు సూచించింది. ఈ మేరకు 2025 సెప్టెంబర్ 30 నాటికి 75 శాతం ఏటీఎమ్‌లలో కనీసం ఒక్క క్యాసెట్‌లోనైనా రూ.100 లేదా రూ.200 నోట్లు ఉండేలా చూడాలని డెడ్‌లైన్ పెట్టింది. అంతేకాదు 2026 మార్చి 31 నాటికి దీన్ని 90 శాతం పెంచాలని పేర్కొంది. ఆర్బీఐ ఆదేశాలకు అనుగుణంగా డెడ్‌లైన్‌కు ముందే రూ.100, రూ.200 నోట్ల లభ్యత 70 శాతానికిపైగా పెరగడం విశేషం. గతేడాది డిసెంబర్‌లో 65 శాతంగా ఉన్న ఈ నోట్ల లభ్యత ప్రస్తుతం 73 శాతానికి చేరింది. దేశంలోనే అతిపెద్ద నగదు నిర్వహణ సంస్థ అయిన సీఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్ ఈ గణాంకాలను వెల్లడించింది. ఈ సంస్థ దేశంలోని మొత్తం 2,15,000 ఏటీఎమ్‌లలో 73,000 ఏటీఎమ్‌లను నిర్వహిస్తోంది.

## పశ్చిమాసియా సంక్షోభంతో పెరుగుతున్న ముడి చమురు ధరలు.. భారత కంపెనీలపై ఒత్తిడి..!



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగుతుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారతదేశం ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది.

## డీలాపడిన ఎగుమతులు.. గత నెలలో 2.17 శాతం పతనం




న్యూఢిల్లీ, జూన్ 16: వరుసగా రెండు నెలలుగా పెరుగుతూ వచ్చిన ఎగుమతులు మళ్లీ డీలాపడ్డాయి. గడిచిన నెలకుగాను ఎగుమతులు 2.17 శాతం తగ్గాయి. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన ఎగుమతులతో పోలిస్తే 38.73 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే నెలలో దేశీయ దిగుమతులు కూడా ఏడాది ప్రాతిపదికన 1.7 శాతం తగ్గి 60.61 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. దీంతో వాణిజ్యలోటు(ఎగుమతులు-దిగుమతుల మధ్య వ్యత్యాసం) 21.88 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే నెలలో 22.51 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యలోటు..ఏప్రిల్ నెలలో 26.42 బిలియన్ డాలర్లుగా నమోదైంది. పసిడి, క్రూడాయిల్ దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలలు(ఏప్రిల్ నుంచి మే వరకు) ఎగుమతులు 3.11 శాతం పెరిగి 77.19 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 8 శాతం ఎగబాకి 125.52 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో వాణిజ్యలోటు 48.33 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయి. గత నెలలో బియ్యం, ఇనుప ఖనిజం, జెమ్స్ అండ్ జ్యువెల్లరీ, ఇంజినీరింగ్, పలు టెక్స్‌టైల్ ఉత్పత్తుల ఎగుమతులు ప్రతికూలానికి పడిపోయాయి. దీంతోపాటు పెట్రోలియం ప్రొడక్ట్ ఎగుమతులు కూడా 30 శాతం పడిపోయి 5.6 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే నెలలో క్రూడాయిల్ దిగుమతులు 26.14 శాతం తగ్గి 14.75 బిలియన్ డాలర్లకు పరిమితమవగా, గోల్డ్ దిగుమతులు 12.6 శాతం తగ్గి 2.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి

## మీరు ఈ పని చేయకపోతే మీ ఈపీఎఫ్‌వో నుంచి డబ్బును ఉపసంహరించుకోలేరు!
















ప్రతి నెలా ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ )లో జమ అవుతుంటుంది. మీరు పదవీ విరమణ సమయంలో లేదా అవసరమైన సమయంలో ఈ డబ్బును ఉపయోగించాలనుకుంటే మీరు వెంటనే ఖాతాకు సంబంధించిన కొన్ని పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. మీరు ఈ పనులను పూర్తి చేయకపోతే అవసరమైన సమయంలో నుండి డబ్బును విత్‌డ్రా చేయలేరు. మీ డబ్బు ప్రతి నెలా ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ )లో జమ అవుతుంటుంది. మీరు పదవీ విరమణ సమయంలో లేదా అవసరమైన సమయంలో ఈ డబ్బును ఉపయోగించాలనుకుంటే మీరు వెంటనే ఖాతాకు సంబంధించిన కొన్ని పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. మీరు ఈ పనులను పూర్తి చేయకపోతే అవసరమైన సమయంలో నుండి డబ్బును విత్‌డ్రా చేయలేరు.

మీరు పదవీ విరమణ సమయంలో, అవసరమైనప్పుడు నుండి మీ మొత్తాన్ని సులభంగా ఉపసంహరించుకోవాలనుకుంటే %కి సంబంధించిన కొన్ని పనుల గురించి తెలుసుకోండి. వీటిని మీరు సకాలంలో పూర్తి చేయాలి. తద్వారా మీరు ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి పీఎఫ్ డబ్బును సులభంగా ఉపసంహరించుకోగలుగుతారు. మీరు పదవీ విరమణ సమయంలో, అవసరమైనప్పుడు నుండి మీ మొత్తాన్ని సులభంగా ఉపసంహరించుకోవాలనుకుంటే కి సంబంధించిన కొన్ని పనుల గురించి తెలుసుకోండి. వీటిని మీరు సకాలంలో పూర్తి చేయాలి. తద్వారా మీరు ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి పీఎఫ్ డబ్బును సులభంగా ఉపసంహరించుకోగలుగుతారు.

ఆధార్‌ను తో లింక్ చేయండి: మీ ఆధార్ కార్డుకు అంటే యూనివర్సల్ అకౌంట్ నంబర్‌ను లింక్ చేయడం అవసరం. మీరు ను ఆధార్‌కు లింక్ చేయకపోతే, మీ నిష్క్రియం అవుతుంది. మీ పీఎఫ్ మొత్తం ఈపీఎఫ్‌వో ??ఖాతాలో జమ కాదు. మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి పీఎఫ్‌ను ఉపసంహరించుకోలేరు. ఆధార్‌ను తో లింక్ చేయండి: మీ ఆధార్ కార్డుకు అంటే యూనివర్సల్ అకౌంట్ నంబర్‌ను లింక్ చేయడం అవసరం. మీరు ను ఆధార్‌కు లింక్ చేయకపోతే, మీ నిష్క్రియం అవుతుంది. మీ పీఎఫ్ మొత్తం ఈపీఎఫ్‌వో ??ఖాతాలో జమ కాదు. మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి పీఎఫ్‌ను ఉపసంహరించుకోలేరు.


నామినీ పేరు తప్పనిసరి అవసరం: మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతాలో నామినీ పేరును జోడించకపోతే మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోలేరు. మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతాలో నామినీ పేరును జోడించకపోతే మీరు త్వరగా మీ ఖాతాలో నామినీ పేరును జోడించాలి. దీనితో పాటు, మీరు మీ పీఎఫ్ ??ఖాతాలో కేవైసీని కూడా అప్‌డేట్ చేయాలి. నామినీ పేరు తప్పనిసరి అవసరం: మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతాలో నామినీ పేరును జోడించకపోతే మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోలేరు. మీరు మీ ఈపీఎఫ్‌వో ??ఖాతాలో నామినీ పేరును జోడించకపోతే మీరు త్వరగా మీ ఖాతాలో నామినీ పేరును జోడించాలి. దీనితో పాటు, మీరు మీ పీఎఫ్ ??ఖాతాలో కేవైసీని కూడా అప్‌డేట్ చేయాలి.

మొబైల్ నంబర్‌ను ఎలా అప్‌డేట్ చేయాలి?: ఈ ప్రక్రియను ఈపీఎఫ్‌వో ??అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా చేయవచ్చు. ముందుగా సభ్యుడు తన యూనివర్సల్ అకౌంట్ నంబర్ , పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ సహాయంతో లాగిన్ అవ్వాలి. దీని తర్వాత మేనేజ్ ట్యాబ్‌కి వెళ్లి, కాంటాక్ట్ డీటెయిల్స్ ఆప్షన్‌ను ఎంచుకోండి. ఇక్కడ, కొత్త మొబైల్ నంబర్‌ను రెండుసార్లు నమోదు చేసిన తర్వాత, గెట్ ఆథరైజేషన్ పిన్‌పై క్లిక్ చేయండి. మీ కొత్త నంబర్‌కు 4-అంకెల పిన్ వస్తుంది. దానిని నమోదు చేసిన తర్వాత మీరు మార్పులను సేవ్ చేయిపై క్లిక్ చేయాలి. దీని తర్వాత మొబైల్ నంబర్ అప్‌డేట్ నిర్ధారణ ఈపీఎఫ్‌వో ??ద్వారా ద్వారా అందుతుంది. మొబైల్ నంబర్‌ను ఎలా అప్‌డేట్ చేయాలి?: ఈ ప్రక్రియను ఈపీఎఫ్‌వో ??అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా చేయవచ్చు. ముందుగా సభ్యుడు తన యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ సహాయంతో లాగిన్ అవ్వాలి. దీని తర్వాత మేనేజ్ ట్యాబ్‌కి వెళ్లి, కాంటాక్ట్ డీటెయిల్స్ ఆప్షన్‌ను ఎంచుకోండి. ఇక్కడ, కొత్త మొబైల్ నంబర్‌ను రెండుసార్లు నమోదు చేసిన తర్వాత, గెట్ ఆథరైజేషన్ పిన్‌పై క్లిక్ చేయండి. మీ కొత్త నంబర్‌కు 4-అంకెల పిన్ వస్తుంది. దానిని నమోదు చేసిన తర్వాత మీరు మార్పులను సేవ్ చేయిపై క్లిక్ చేయాలి. దీని తర్వాత మొబైల్ నంబర్ అప్‌డేట్ నిర్ధారణ ఈపీఎఫ్‌వో ??ద్వారా ద్వారా అందుతుంది.

## మొబైల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. ఇక నెట్‌వర్క్ మారాలంటే 90 రోజులు కాదు.. 30 రోజులే..

సాధారణంగా మొబైల్ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా పోస్టు పెయిడ్ నుంచి ప్రీ పెయిడ్ లేదా ప్రీ పెయిడ్ నుంచి పోస్ట్ పెయిడ్‌కు మారుతుంటారు. ఇలా మారాలంటే 90 రోజుల పాటు వేచి ఉండాల్సి ఉంటుంది. కానీ దానిని 30 రోజులకు తగ్గించారు. అది కూడా ఆధారిత ద్వారా మాత్రమే మారవచ్చు. మొబైల్ వినియోగదారుల కోసం టెలికమ్యూనికేషన్ల విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో మొబైల్ సిమ్ కార్డు వాడుతున్న వినియోగదారులకు ఎంతో ఉపశమనం కలగనుంది. వన్ టైమ్ పాస్‌వర్డ్ )ఆధారిత ప్రక్రియ ద్వారా ప్రీపెయిడ్ నుంచి పోస్ట్‌పెయిడ్‌కు లేదా పోస్ట్‌పెయిడ్ నుంచి ప్రీపెయిడ్‌కు మారే ప్రక్రియను సులభతరం చేసింది. ఇప్పుడు కొత్త నిబంధనలు అమలు కానున్నాయి. 90 రోజులకు బదులుగా కేవలం 30 రోజులకే నెట్‌వర్క్‌ను మారేందుకు అవకాశం ఉంది. ఇప్పుడు దీూచీూ, వంటి నెట్‌వర్క్‌లలో ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ సిమ్‌లను మారడం సులభతరం కానుంది. సాధారణంగా మొబైల్ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా పోస్టు పెయిడ్ నుంచి ప్రీ పెయిడ్ లేదా ప్రీ పెయిడ్ నుంచి పోస్ట్ పెయిడ్‌కు మారుతుంటారు. ఇలా మారాలంటే 90 రోజుల పాటు వేచి ఉండాల్సి ఉంటుంది. కానీ దానిని 30 రోజులకు తగ్గించారు. అది కూడా -ఆధారిత ద్వారా మాత్రమే మారవచ్చు. సంబంధిత టెలికాం ఆపరేటర్ సెంటర్‌కు వెళ్లి కేవైసీ ద్వారానే మారవచ్చు. అయితే మొదటిసారిగా తమ ప్లాన్ మార్చుకోవాలనుకొనే వారికి మాత్రమే ఈ సౌలభ్యం ఉంటుంది. ఒకవేళ మరోసారి మారాలంటే 90 రోజులు వేచి ఉండాల్సిందే. ఈ కొత్త నిబంధనతో యూజర్ల సమయం ఆదా అవుతుంది. ఈ నిర్ణయం గురించి తన అధికారిక హ్యాండిల్‌లో తెలియజేసింది. ఇప్పుడు వినియోగదారులు తమ ప్రస్తుత మొబైల్ కనెక్షన్‌ను 30 రోజుల్లోపు మాత్రమే మార్చుకోగలరని తెలిపింది. దీని కోసం వారు సంబంధిత టెలికాం కంపెనీ స్టోర్‌కు వెళ్లి ద్వారా ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది.

**నిబంధనలలో ఏమి మారింది?**




21 సెప్టెంబర్ 2021న అమలు చేయబడిన పాత నిబంధన ప్రకారం, వినియోగదారులు కనెక్షన్‌ను మార్చడానికి 90 రోజులు వేచి ఉండాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు ఈ కూలింగ్ వ్యవధిని 30 రోజులకు తగ్గించారు. సరైన నెట్‌వర్క్ లేదా సేవ కారణంగా ప్లాన్‌ను మార్చుకోవాలనుకునే వినియోగదారులకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. వారు ఇకపై మూడు నెలల పాటు వేచి ఉండాల్సిన అవసరం లేదు.

**మొదటిసారి 30 రోజులు:** ఈ నియమం మొదటిసారి ప్రీపెయిడ్ నుండి పోస్ట్‌పెయిడ్‌కు లేదా పోస్ట్‌పెయిడ్ నుండి ప్రీపెయిడ్‌కు మారుతున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. అంటే మొదటిసారి ప్లాన్‌ను మార్చడానికి వినియోగదారుడు 30 రోజులు మాత్రమే వేచి ఉండాలి. ఒక వినియోగదారుడు మళ్ళీ ప్లాన్ మార్చుకోవాలనుకుంటే, ఆధారిత ప్రక్రియ ద్వారా చివరి మార్పు జరిగిన 90 రోజుల తర్వాత మాత్రమే అతను అలా చేయడానికి అనుమతి ఉంటుంది. ప్లాన్ మార్చడానికి ముందు ప్రతిసారీ ఈ నియమం గురించి కస్టమర్లకు తెలియజేయాలని టెలికాం కంపెనీలకు సూచించబడింది. ఒక వినియోగదారుడు 30 లేదా 90 రోజుల వ్యవధి పూర్తయ్యేలోపు సేవను మళ్ళీ మార్చుకోవాలనుకుంటే, అతను ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా అధీకృత దుకాణాలు లేదా అమ్మకపు కేంద్రాల నుండి అలా చేయవచ్చు. వినియోగదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యొక్క ఈ కొత్త నియమాన్ని తీసుకువచ్చారు, దీని కారణంగా మొబైల్ సేవను మార్చడం ఇప్పుడు గతంలో కంటే సులభం మరియు వేగంగా మారింది.

## అదిరిపోయేవార్త.. నేడు తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే?












మహిళలు ఎక్కువగా ఇష్టపడేదాంట్లో ఏదైనా ఉన్నదా అంటే అది బంగారమే. మగువల మనసు దోచడంలో బంగారం ముందు స్థానంలో ఉంటుంది. అంతే కాకుండా చిన్న ఫంక్షన్స్ నుంచి పెద్ద పెద్ద శుభకార్యాల వరకు ఏ వేడుక జరిగినా మహిళలు ఒంటి నిండా బంగారం ధరించడానికికే ఎక్కువ ఆసక్తిచూపుతుంటారు. అంతే కాకుండా ఇంట్లో పెళ్లి జరుగుతుందంటే బంగారం కొనుగోలు చేయడంపైనే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతారు. ఇంకొంత మంది అయితే బంగారం కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఇప్పుడు బంగార కొనుగోలు చేయాలంటే చుక్కలు చూడాల్సిన పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. ఎందుకంటే ? రోజు రోజుకు పసిడి ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాగా, నేడు మంగళ వారం మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం. నేడు బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే పసిడి ధర కాస్త తగ్గింది.జూన్ 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,500 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,040గా ఉంది. జూన్ 16 2025 సోమవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.101,510గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.101,500గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.93,050గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.93,040గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.101,500 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.93,050లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500, 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 19 - 06 - 2025



వరుస ట్రాజిక్ ఘటనలు స్టార్ హీరోయిన్ కంగన రనౌత్ ని భయపెట్టినట్టే కనిపిస్తోంది.

# 2025 తస్మాత్ జాగ్రత్త.. స్టార్ హీరోయిన్ హెచ్చరిక

వరుస ట్రాజిక్ ఘటనలు స్టార్ హీరోయిన్ కంగన రనౌత్ ని భయపెట్టినట్టే కనిపిస్తోంది. అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటనలో విమానంలోని 241 మంది మరణించడం, విమానం పడ్డ భవంతిలో 20 మంది పైగా విద్యార్థులు మరణించడం.. అంతకుముందు ఇండియా- పాకిస్తాన్ వార్.. ఇవన్నీ కంగనను కలతకు గురి చేసాయి. ఇంతలోనే ఇప్పుడు సీనియర్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త సంజయ్ కపూర్ ఆకస్మిక మరణం తనలో భయాన్ని బయటపెట్టింది. మొదట గుండె నొప్పి కారణంగా సంజయ్ మరణించాడని ప్రచారమైంది. కానీ ఆ తర్వాత అసలు నిజం తెలిసింది. అతడు మైదానంలో పోలో ఆడుతుండగా ఒక తేనెటీగ అకస్మాత్తుగా అతడి గొంతులోకి దూరింది.. గొంతు నాళంలో అది తీవ్రంగా కుట్టడంతో అలెర్జీ కారణంగా శ్వాసనాళం మూసుకుపోయింది. ఈ తీవ్ర పరిణామానికి వెంటనే అతడికి గుండె నొప్పి వచ్చి మరణించాడు. నేచురల్ స్టార్‌పై తమిళ్ డైరెక్టర్ ఇంట్రెసింగ్ పోస్ట్! ఇది నిజంగా షాకిచ్చే ఘటన. అందుకే జరగకూడనివి అన్నీ జరుగుతున్నాయి.. 2025 లో వరస ఘటనలు కలచి వేస్తున్నాయని కంగన సోషల్ మీడియాలో ఆందోళన చెందింది. ఈ ఏడాది ఇంకా ఏం జరుగుతాయో.. ఏం చూడబోతున్నామో.. తస్మాత్ జాగ్రత్త! అంటూ హెచ్చరించింది. నిజంగానే కంగన హెచ్చరికను ఒక మేల్కొలుపుగా భావించాలి. పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ ఆకస్మిక మరణంతో షాక్‌కు గురైన కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ కథనాలలో ఇలా రాసింది. మరో నమ్మశక్యం కాని సంఘటన.. సంజయ్ కపూర్ (కరిష్మా కపూర్ మాజీ భర్త) పోలో మైదానంలో ఉన్నప్పుడు, ఒక తేనెటీగ అతని నోటిలోకి వెళ్లి (అవును పోలో మైదానంలో మధమక్కి) అతడిని కుట్టి అతడి శ్వాసనాళాన్ని అడ్డుకుంది. అతడు ఊపిరి ఆడలేకపోయాడు, కాబట్టి అతడు ఆటను ఆపమని కోరాడు.. కానీ వెంటనే గుండెపోటుతో మరణించాడు. ఇంతకుముందు కరిష్మా కపూర్ సోదరి కరీనా కపూర్ భర్త సైఫ్ అలీఖాన్ పై దుండగుడి కత్తి పోట్ల సమయంలోను కంగన తనదైన శైలిలో స్పందించిన సంగతి తెలిసిందే.

# ప్రియాంకను అనుకున్నారు.. రకుల్‌ను తీసుకున్నారు



భారతీయ చిత్ర పరిశ్రమ ఇప్పుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'రామాయణ'. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు నితిశ్ తివారి భక్తిశ్రద్ధలతో రూపొందిస్తున్నారు. వివాదాలకు తావు లేకుండా, విజువల్ వండర్‌గా 'రామాయణ' చిత్రాన్ని రూపొందించడానికి కృషి చేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే మొదలైనా గత ఏడాది నవంబర్ నెలలో అధికారికంగా వివరాలు వెల్లడించారు. సాయిపల్లవి సీతగా, రావణుడిగా కన్నడ హీరో యశ్, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణునిగా, కాజల్ అగర్వాల్ మండోదరిగా, లారా దత్తా కైకేయిగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ఇక ఈ సినిమాలో మరో కీలకమైన పాత్ర శూర్పణఖ. రామ, రావణ యుద్ధం జరగడానికి కారణమైన ఈ పాత్రను రకుల్ ప్రీత్‌సింగ్ పోషించనున్నారు. ఆమె కంటే ముందు ఆ పాత్ర కోసం ఎవరిని సంప్రదించారో తెలుసా? పలు భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్న ప్రియాంక చోప్రాను. ఆమె శూర్పణఖ పాత్ర పోషిస్తే అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటున్న 'రామాయణ' చిత్రానికి అదనపు ఆకర్షణ అవుతుందని దర్శకనిర్మాతలు భావించారు. అయితే తనకున్న ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఆ పాత్ర చేయలేనని ప్రియాంక చెప్పడంతో అప్పుడు రకుల్‌ను ఈ అవకాశం వరించింది. ప్రియాంక చోప్రా ఇప్పుడు మహేశ్, దర్శకుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా కూడా రామాయణగాథ స్ఫూర్తితో రూపొందుతుండడం విశేషంగా పేర్కొనాలి.







# ఆ టాప్ హీరోయిన్ రీ ఎంట్రీ ఉందా లేదా..?

**ఇక పెళ్లి ఆ వెంటనే తల్లి అవ్వడంతో ఆసిన్ కంప్లీట్ ఫ్యామిలీ ఉమెన్ గా మారింది.**

**అందుకే ఈ పదేళ్లలో కనీసం ఒక సినిమా వేడుకల్లో కూడా సరదాగా కూడా కనిపించలేదు ఆసిన్.**

సౌత్ స్టార్ హీరోయిన్ అసిన్ తెలుగులో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. అటు సీనియర్ స్టార్స్ తో పాటు ప్రభాస్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్స్ తో కూడా అమ్మడు నటించింది. ఐతే సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆసిన్ అక్కడ మంచి క్రేజ్ సంపాదించింది. ఐతే పెళ్లి తర్వాత అమ్మడు పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య పెళ్లి తర్వాత చాలా మంది కెరీర్ కు గ్యాప్ ఇచ్చి మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి సర్ ప్రైజ్ చేస్తున్నారు. అఫ్కోర్స్ హీరోయిన్ పాత్రలే చేయకపోయినా సరే సపోర్టింగ్ రోల్స్ లో తమ సత్తా చాటుతున్నారు. నేచురల్ స్టార్‌పై తమిళ్ డైరెక్టర్ ఇంట్రెసింగ్ పోస్ట్! 20 ఏళ్ల క్రితం యూఎస్ వెళ్లిన లయ మళ్లీ తమ్ముడు సినిమాతో మేకప్ వేసుకున్నారు. ఐతే అసిన్ కి మళ్లీ సినిమాల్లో నటించే ఆలోచన ఉందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ సడెన్ గా కెరీర్ కి ఫుల్ స్టాప్ పెట్టేసింది అమ్మడు. 2015 లో అసిన్ చివరగా ఆల్ ఈజ్ వెల్ సినిమా చేసింది. ఆ తర్వాత ఏ సినిమా చేయలేదు. ఆ నెక్స్ట్ ఇయర్ అనగా 2016 లోనే రాహుల్ శర్మని పెళ్లాడింది ఆసిన్. 2017 లో వాళ్లకు ఒక పాప పుట్టింది. 27 ఏళ్ల తర్వాత హిట్ కాంబినేషన్! ఇక పెళ్లి ఆ వెంటనే తల్లి అవ్వడంతో ఆసిన్ కంప్లీట్ ఫ్యామిలీ ఉమెన్ గా మారింది. అందుకే ఈ పదేళ్లలో కనీసం ఒక సినిమా వేడుకల్లో కూడా సరదాగా కూడా కనిపించలేదు ఆసిన్. ఐతే అసిన్ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది కానీ ఫుల్ స్టాప్ పెట్టినట్టు కాదని కొందరు అంటున్నారు. ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఉన్న ప్రతి హీరోయిన్ తమ ఫ్యాన్స్ ని అలరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. కానీ దానికి ఒక సరైన సమయం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఆసిన్ కి కూడా ఏదైనా ఆఫర్ వస్తే ఈ పాత్ర తను చేస్తేనే బాగుంటుంది అని అనిపిస్తే చాలు తప్పకుండా మళ్లీ ఆన్ స్క్రీన్ మెరుస్తుంది. ఐతే రీ ఎంట్రీ తర్వాత మళ్లీ హీరోయిన్ గా చేయకపోయినా తనకు సూటయ్యే పాత్రలతో ఆసిన్ మెప్పిస్తుందని చెప్పొచ్చు. ఒకప్పటి హీరోయిన్స్ రీ ఎంట్రీ ట్రెండ్ నడుస్తున్న ఈ టైం లో ఆసిన్ కూడా మళ్లీ టాలీవుడ్ సినిమాలు చేస్తే మాత్రం అమ్మడి ఫ్యాన్స్ సూపర్ హ్యాపీ అవుతారని చెప్పొచ్చు.

# బాసిల్‌కు బన్నీ గ్రీన్‌సిగ్నల్

'పుష్ప అంటే ఇంటర్నేషనల్' అంటూ 'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్‌లానే ఇప్పుడు ఆయన ఇమేజ్ కూడా ఇంటర్నేషనల్ లెవల్‌కు వెళ్లింది. దాంతో ఆయనతో సినిమాలు చేయబోయే దర్శకులు అంటూ రోజుకో పేరు తెరపైకి తెస్తున్నాయి సోషల్ మీడియా వర్గాలు. తాజాగా అల్లు అర్జున్‌ను డైరెక్ట్ చేయబోతున్న దర్శకుల జాబితాలో మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ పేరు చేరింది. ఆయనతో ఓ సినిమా చేసేందుకు బన్నీ ఎస్ చెప్పారంటూ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బాసిల్ చెప్పిన కథ అల్లు అర్జున్‌కు బాగా నచ్చిందని, త్వరలోనే వీరి కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వస్తుందనేది ఆ వార్తల సారాంశం. బాసిల్ జోసఫ్ నటుడిగా, దర్శకుడిగా మలయాళ పరిశ్రమలో వరుస విజయాలను సొంతం చేసుకుంటున్నారు. అయితే అవేవీ అల్లు అర్జున్ స్థాయికి తూగేవి మాత్రం కావు. కాబట్టి ఈ ప్రచారంలో నిజానిజాలేమిటో తెలియాలంటే కొంతకాలం ఆగాల్సిందే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు.





# వీరమల్లు.. ఇలాగైతే ఎప్పటికి?

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో హరి హర వీరమల్లు సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే.

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో హరి హర వీరమల్లు సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. యాక్షన్, అడ్వెంచర్ జోనర్ లో క్రిష్, జ్యోతికృష్ణ వహించిన ఆ మూవీని మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏఎం రత్నం నిర్మించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా, అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఎప్పుడో ప్రారంభమైన వీరమల్లు షూటింగ్.. కొన్ని రీజన్స్ వల్ల లేట్ అవుతూ వచ్చింది. క్రిష్ కొంత భాగం తెరకెక్కించగా, ఆ తర్వాత దర్శకత్వం బాధ్యతలను జ్యోతికృష్ణ తీసుకున్నారు. ఇన్నేళ్లు సెట్స్ పై ఉన్న మూవీకి రీసెంట్ గా పవన్ డేట్స్ కేటాయించడంతో షూటింగ్ పూర్తయింది. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. సీనియర్ స్టార్ తో హిట్ బ్యూటీ రొమాన్స్! అన్నీ అనుకున్నట్లు జరిగితే.. రెండు రోజుల క్రితం సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వీఎఫ్ ఎఫ్ వర్క్ పెండింగ్ ఉండడంతో మరోసారి రిలీజ్ ను వాయిదా వేశారు మేకర్స్. త్వరలో కొత్త రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని చెప్పారు. కానీ సోషల్ మీడియాలో హరి హర వీరమల్లు కొత్త విడుదల తేదీపై రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జులై 4 అని, జులై 25 అని జోరుగా కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. దీనిపై మేకర్స్ రెస్పాండ్ అయ్యి.. తమ సోషల్ మీడియా ఖాతాల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. అప్పటి వరకు మీ సపోర్ట్, లవ్ ఉండాలని కోరుకుంటున్నట్లు నాలుగు రోజుల క్రితం చెప్పారు. దీంతో అనౌన్స్మెంట్ వచ్చేస్తుందని ఆశపడ్డారు. కొరటాల 'దేవర 2' ఇప్పట్లో కష్టమేనా? కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఏం జరుగుతుందో తెలియదు కానీ మేకర్స్ ఇంకా విడుదల ఎప్పుడు అనేది ప్రకటించలేదు. దీంతో ఇప్పుడు సినీ ప్రియులు, పవన్ ఫ్యాన్స్.. రిలీజ్ డేట్ కోసం పోస్టులు పెడుతున్నారు. రత్నం గారు.. కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేయండని కోరుతున్నారు. ఏం జరుగుతుందని క్వశ్చన్ చేస్తున్నారు. అయితే వీరమల్లు డిజిటల్ హక్కులు కొనుగోలు చేసిన అమెజాన్ ప్రైమ్ వీడియో.. ఆగస్టులో సినిమాను స్ట్రీమింగ్ చేద్దామని నిర్ణయించుకుందట. కానీ మేకర్స్ సినిమాను వాయిదా వేశారు. దీంతో కొత్త రిలీజ్ డేట్ కోసం రీసెంట్ గా అమెజాన్ ప్రైమ్ నిర్వాహకులతో నిర్మాత డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. మరి ఎప్పుడు వీరమల్లు రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తారో వేచి చూడాలి.



# నాగుపాముగా మారే యువకుడి కథతో

ఫిలిం ఇనిస్టిట్యూట్ లో నటశిక్షణ పొందిన తర్వాత చిరంజీవి అలియాస్ కొణిదెల శివశంకర వరప్రసాద్ మద్రాసులో చాలా ప్రయత్నాలు చేసారు. ఆ సమయంలోనే ఆయనకు కెరీర్ తొలి దశలో మంచి విజయం సాధించిన చిత్రం - పున్నమి నాగు. నటుడిగా చిరుకి గొప్ప గుర్తింపు తెచ్చిన చిత్రమిది. ఎం. రాజశేఖర్ దర్శకత్వంలో 1980లో విడుదలైంది. ఇందులో చిరంజీవి, నరసింహ రాజు, రతి అగ్నిహోత్రి ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఎం. కుమరన్, ఎం. శరవణన్, ఎం. బాలసుబ్రమణియం కలిసి ఎవియం ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించారు. చక్రవర్తి ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమా కథాంశం ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇది నాగులు అనే పాములను ఆడించుకునే వ్యక్తి కథ. అతడు పూర్ణిమ అనే యువతిని ప్రేమిస్తాడు. మేనక పెంపుడు అన్న రాజు నాగులు చెల్లెలు వరసైన లక్ష్మిని ప్రేమిస్తాడు. నాగులు తండ్రి చిన్నప్పటి నుంచి అతనికి కొంచెం కొంచెం పాము విషం తినే తిండిలో కలిపి ఇస్తుంటాడు. దీనివల్ల అతనికి పాము కరిచినా ఏమీ కాకుండా ఉంటుంది. ప్రతి పౌర్ణమికీ అతడు ఒక కన్యను వెతుక్కుంటూ వెళుతూ ఉంటాడు. అతడిని కలిసిన అమ్మాయిలంతా అతడిలో ఉన్న విషానికి బలవుతూ ఉంటారు. ఈ విషయం ఎవరికీ తెలియదు. ఒకసారి పూర్ణిమ కూడా అలాగే మరణిస్తుంది. చనిపోయిన పూర్ణిమ ఒంటి మీద ఎక్కడా పాము కాటు గుర్తులు లేకపోవడంతో రాజుకు నాగులు మీద అనుమానం మొదలవుతుంది. ఒక యువతి ఆ ఊరికి టీచర్ గా వచ్చి నాగులు చేతిలో మరణిస్తుంది. రాజు ఆమె చేతిలో ఉన్న కెమెరాను చూసి నాగులు పాములా మారిపోయినట్లు గమనిస్తాడు. నాగులు తండ్రి చనిపోబోయే ముందు ఆ రహస్యాన్ని నాగులుకి వెల్లడిస్తాడు. నాగులు దానికి విరుగుడు కోసం ప్రయత్నిస్తాడు. కానీ అప్పటికే బాగా ఆలస్యం అయిపోయి ఉంటుంది. అతని చర్మం పాము కుబుసం లాగా కొంచెం కొంచెం ఊడిపోతూ ఉంటుంది. ఊరి వాళ్ళు రాకముందే అక్కడి నుంచి పారిపొమ్మని అతనికి రాజు సలహా ఇస్తాడు. కానీ నాగులు తనకు పాములాగా బతకడం కన్నా మరణమే శరణ్యమని కొండమీద నుంచి దూకి మరణిస్తాడు. అద్భుతమైన కథాంశంతో పాటు చక్రవర్తి ట్యూన్స్ , వేటూరి సాహిత్యం, నటీనటుల అద్భుత ప్రదర్శనతో పున్నమినాగు రక్తి కట్టిస్తుంది. నాగులు పాత్రలో చిరంజీవి అభినయం, ఆహార్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. పతాక సన్నివేశాల్లో చిరంజీవి డైలాగులు కంటతడి పెట్టిస్తాయి. 13 జూన్ 1980లో ఈ చిత్రం విడుదలైంది. అప్పటికే విడుదలై విజయం సాధించిన కన్నడ చిత్రం 'హున్నిమియే రాత్రియాలి' అనే చిత్రానికి అధికారిక రీమేక్ పున్నమినాగు. నాగుపాముగా మారే యువకుడి కథతో నాలుగు దశాబ్దాల క్రితమే ఫిక్షన్ సినిమా తీసిన దర్శకుడు రాజశేఖర్ ప్రతిభను మెచ్చుకుని తీరాలి. నేటి ట్రెండ్ లో చూస్తే ఇది కూడా పాన్ ఇండియన్ సినిమానే.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332